WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం 17 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 230
పేజీలు: 08 | వెల: రూ.2:00



## నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

### రేపు ప్రధాని మోడీతో భేటీ

న్యూఢిల్లీ,ఆగస్టు16(సాక్ష్యం): భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా

మిగతా 2 లో..



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి


### సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల

హైదరాబాద్,ఆగస్టు16(సాక్ష్యం): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు

మిగతా 2 లో..

# ముంచెత్తిన వాన

- తెలంగాణకు భారీ వర్షసూచన
- వర్షలతో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ఆదిలాబాద్ జిల్లాలో దంచికొడుతున్న వానలు
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి
- కిన్నరసానికి భారీగా వరదనీరు చేరిక
- శ్రీరాం సాగర్‌కు భారీగా వరదనీరు
- **జలకళ సంతరించుకున్న ప్రాజెక్ట్**



హైదరాబాద్,ఆగస్ట్16(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు.. వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉద్యోగస్తులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. అవపరమైతే తప్ప జనాలను బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు

మిగతా 2 లో..

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

### అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు16(సాక్ష్యం): భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు.

మిగతా 2 లో..

# ఉద్యమకారులనుకునే వాళ్లకు వేలకోట్లు ఎక్కడివి?

- అసలైన ఉద్యమకారులు తాము ఉద్యమకారులమని చెప్పకోలే
- కొందరు గాలి ప్రణాళికలతో దేశాన్ని ఏలాలలని చూశారు
- వ్యక్తిగత కక్షలకోసం రాజకీయాలు వాడుకునే స్థాయిలో లేను
- **అందెశ్రీ హసిత భాష్పాలు పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్**



హైదరాబాద్, ఆగస్టు16(సాక్ష్యం): తెలంగాణ ఉద్యమంలో ఆనాటి నుంచినేటి వరకు ...అసలైన ఉద్యమకారులు ఎవరు కూడా తాము ఉద్యమకారుణ్ణి అని చెప్పుకోలేదని, కొద్ది మంది ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకి టీవీలు, పేపర్లు, వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో తనకు అర్థం కావడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు గాలికి అనుకూలంగా ప్రణాళికలు వేసుకుని, దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో తెలంగాణ పేరు, పేగు బంధాన్ని తెంచుకున్నారని పరోక్షంగా

మిగతా 3 లో..




# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

### సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్
### సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్

వాషింగ్టన్,ఆగస్ట్16(సాక్ష్యం): ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్ధాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా

మిగతా 3 లో..

# మేడిగడ్డను కూల్చే కుట్రలు

- కేసు నమోదయినా ఎందుకు పురోగతి లేదు
- సీబీఐ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయి
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్

హైదరాబాద్,ఆగస్టు16(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా పెట్టిందని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. కావాలనే అక్కడ రిపేర్లు చేయకుండా, నీటిని ఎత్తపోయకుండా పడావుపెట్టారని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని ఏఈఈ రవికాంత్ ఫిర్యాదు చేశారని, అక్టోబర్ 2023, 21న సాయంత్రం 6.30 గంటలకు మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైందని గుర్తు చేశారు. అసాంఘిక శక్తులు ఉన్నాయని ఏఈఈ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు– చెప్పారు. అయినప్పటికీ.. ఈ కేసు విచారణపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి,

మిగతా 3 లో..






## పాక్ వరద మృతులు 321కి చేరిక

లాహోర్,ఆగస్ట్16(సాక్ష్యం): పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ల్లోని పలు ప్రాంతాల్లో వరదలకు మృతి చెందిన వారి సంఖ్య 321కు చేరుకుంది. ఈ విషయాన్నిఅక్కడి అధికారులు వెల్లడించారు. గల్లంతయిన వారి కోసం గాలిస్తున్నారు.

మిగతా 3 లో..



# సంపాదకీయం

## రక్తి కట్టని నేతల రాజకీయ డ్రామాలు !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి-4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్లు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది. ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పాననన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు- ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలిసి రావడం లేదు. ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్‌ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కయ్యిందని బిఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్‌ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుపదేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్‌ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నాని కూడా గమనించాలి. ఇలాగే రాజకీయ డ్రామాలు ఆడితే ఏదో ఒకరోజు ఓప్పుడో ఒకప్పుడు వారు తమ అక్కసు వెళ్లగక్కగ తప్పదు.

# ముంచెత్తిన వాన

మొదటిపేజీ తరువాయి..

ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరో పదకొండు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసి.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో 3రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. జిల్లాలోని పలు జిల్లాల్లో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపిలేకుండా వాన పడుతున్నది. దీంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. సిరికొండ మండలం లో చికమాగన్ వాగు ఉప్పొంగింది. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నార్నూర్, గాదిగూడ మండలాల్లో లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలలో వర్షపునీరు చేరి జలమయమయ్యాయి. గాదిగూడ మండలంలోని ఖడ్కి లోకారికే, అర్జుని, దాబా, మేడిగూడ, చిత్తగూడ, నార్నూర్‌లోని బాబేఝరి ప్రధాన రహదారులపై లో లేవల్ కల్వర్టులపై వరద నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి ఉమ్మడి మండలంలోని జనం ఇండ్లకే పరిమితమయ్యారు. అత్యవసర సమయంలోనే బయటికి రావాలని, సమస్యలుంటే నేరుగా సంబంధిత శాఖ లేదా డయల్ 100కి సమాచారం అందించాలని నార్నూర్ సీఐ పేందూర్ ప్రభాకర్ తెలిపారు. ఉట్నూరు మండలం దంతనపల్లి వద్ద రోడ్డుపై చెట్లు- కూలిపడిపోయింది. దీంతో ఉట్నూరు నుంచి జన్నారం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్ట్ కు భారీగా వరద చేరడంతో గేట్లు- ఎత్తారు. వరద తాకిడితో ఏడుపాయల వనదుర్గా అమ్మవారి దేవాలయాన్ని మూసేశారు. మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా మాత ఆలయాన్ని పూజారులు, అధికారులు మూసివేశారు. సింగూరు ప్రాజెక్టు గేట్లు- ఎత్తడంతో అమ్మవారి ఆలయం వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ఉధృతి తగ్గిన తర్వాత ఆలయాన్ని తెరుస్తామని అధికారులు తెలిపారు. అప్పటి వరకూ రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతాయని వెల్లడించారు. ఏటా భారీ వరద పో-టె-త్తడంతో అమ్మవారి ఆలయాన్ని ఇలా మూసివేస్తారు. గోదావరి పరివాహకంలో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం(ఇరశసశ-రశశెప) వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతోంది. నీటిమట్టం శుక్రవారం ఉదయం 6 గంటలకు 23.6 అడుగులకు చేరింది. 12 గంటలకు 25.4, 4గంటలకు 26.3అడుగులకు చేరగా.. రాత్రికి 28 అడుగుల వరకు చేరే అవకాశం ఉన్నట్టు- అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా భద్రాచలం గోదావరి స్నానఘట్టాలపై నుంచి నీరు ప్రవహిస్తోంది. భక్తులు, పర్యాటకులకు తెలిసేందుకు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు- చేశారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదనీరు చేరుతోంది. 404.70 అడుగులకు నీటి మట్టం పెరిగింది. మహబూబాబాద్ జిల్లాలోని పాకాల కొత్తగూడం నుంచి గుండాల, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగూడెం అటవీ ప్రాంతాల నుంచి జలాశయానికి 1,700 క్యూసెక్కుల చొప్పున నీరు చేరడంతో డ్యాం అధికారులు అప్రమత్తమయ్యారు. డ్యాం సామర్థం 407 అడుగులు కాగా 404.70 అడుగులకు నీరు చేరడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. జలాశయం దిగువ ప్రాంతం లో ఉన్న లోతట్టు- గ్రామాల ప్రజలు వాగులు దాటొద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఉత్తర తెలంగాణ వరప్రదాయనిగా పేరుగాంచిన శ్రీ రామసాగర్ ప్రాజెక్టు కు భారీగా వరదనీరు చేరుతోంది. ఎగువన గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్ర బాబ్లీ, విష్ణుపురి, మాలేగావ్ ప్రాజెక్టుల నుండి ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి 89,466 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 80.501 టిఎంసిలు ఉండగా శనివారం మధ్యాహ్నం వరకు 1082.30 అడుగులు 51.659 టిఎంసిలుగా ఉందని ప్రాజెక్టు ఎ.ఇ.ఇ.రవి తెలిపారు. ప్రధాన కాలువ కాకతీయ ద్వారా 4,625 వేల క్యూసెక్కులు, మంచి నీటి అవసరాలకు మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కులు, అలీ సాగర్ ఎత్తిపోతల పథకానికి 180 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 541 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1081.10 అడుగులు 48.071 టిఎంసిలుగా ఉందని.. జూన్ 1 నుండి ఇప్పటివరకు 46.930 టిఎంసిల నీరు వచ్చి చేరిందని వివరించారు. జూన్ 1 నుండి ఇప్పటివరకు 8.937 టిఎంసీల నీరు విడుదల చేశామని అధికారులు తెలిపారు.గోదావరి నదిలో భారీగా వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి నదీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.చక్రపాణి తెలిపారు.



## నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించాయి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తన పోస్టులో రాసుకొచ్చారు. ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు- పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరించారు. ఐఎస్ఎస్‌లో 18 రోజుల పాటూ గడిపిన ఆయన 60కిపైగా శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. శుభాన్షు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ--11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు- ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

మొదటిపేజీ తరువాయి..

పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభ్యర్థి ముఖ్యం కాదని, అది పార్టీ చూసుకుంటుందని అన్నారు. మనమంతా ఐక్యంగా పోరాడి కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్బంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు- చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బూత్‌ల వారీగా డివిజన్‌లో ఉన్న 46 బూత్‌ల పరిధిలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు. తామంతా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అజారుద్దీన్ సహా స్థానిక నేతలు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు: ఎమ్మెల్యే

నాగార్జునసాగర్,ఆగస్టు16(సాక్ష్యం): అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. నిడమనూరు మండలంలోని జంగాలవారి గూడెంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనం, రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలు గూడు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా చేయూత అదిస్తుందన్నారు. ఇల్లు మంజూరు కాని వారు ఆందోళన చెందవద్దని, అర్హులైన పేద వారందరికీ ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు యడవల్లి వల్లబ్ రెడ్డి, ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, రూపని కృష్ణయ్య, షేక్ జానీ పాషా, శిరీషాల యాదగిరి, డీలర్ సైదాచారి పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

మొదటిపేజీ తరువాయి..

వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు.

నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటు-వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు-లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశునష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## శ్రీసత్యసాయి జిల్లాలో ఉగ్ర కదలికలతో ఉలిక్కిపాటు

### ధర్మవరంలో నూర్ మహ్మద్ షేక్ అరెస్ట్

శ్రీసత్యసాయి,ఆగస్టు16(సాక్ష్యం): జిల్లా కేంద్రంలో ఉగ్ర కదలికలతో తెలుగు రాష్ట్రాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. అయితే.. ఇప్పటికే ఉగ్రవాది నూర్ మహమ్మద్ షేక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఏపీలో ఉగ్ర కదలికలపై నిఘావర్గాలు, ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టారు. ధర్మవరంలో నూర్ మహమ్మద్ షేక్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మహమ్మద్‌కు పాకిస్తాన్‌కు చెందిన జైషే మహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థతో లింకులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) గుర్తించింది. భారతదేశంలో నిషేధించిన ఉగ్రవాద సంస్థలకు చెందిన వాట్సప్ గ్రూపుల్లో సభ్యుడిగా ఉన్నట్లు- ఐబీ అధికారులు పేర్కొన్నారు. ముస్లిం యువతను అతడు ఉగ్రవాదం వైపు మళ్లిస్తున్నట్లు- అధికారులు చెబుతున్నారు. ఆన్‌లైన్ కాల్స్ ద్వారా పాకిస్తాన్‌లోని జైషే మహమ్మద్, ఇతరులతో మాట్లాడినట్టు- వివరించారు. అలాగే.. ఏపీలో ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా(సీమి) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్న స్టూడెంట్స్‌ను గుర్తించినట్లు- అధికారులు చెప్పారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో ఫోన్‌లో చాటింగ్ చేస్తున్న శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం యువకుడు నూర్ మహ్మద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్ఐఏ, కౌంటర్ ఇంటెలిజెన్స్ నుంచి కీలక సమాచారం అందడంతో అప్రమత్తమైన ధర్మవరం పోలీసులు గత కొద్ది రోజులుగా అతనిపై నిఘాపెట్టారు. గత రాత్రి నూర్ మహమ్మద్ ఇంటి పరిసరాల్లో రెక్కీ నిర్వహించారు. తెల్లవారుజామున డీఎస్పీ నర్సింగప్ప ఆధ్వర్యంలో పోలీసుల బృందం నిందితుడి ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అతను ధర్మవరం మార్కెట్ సమీపంలోని సల్మాన్ బిర్యానీ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.నూర్.. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థల ప్రభావానికి లోనైనట్టు- పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడు పాక్‌లోని ఉగ్రసంస్థలతో నిత్యం వాట్సాప్ చాటింగ్ చేస్తూ.. సుమారు 30 ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా ఉన్నట్టు- గుర్తించారు. నిందితుడి ఇంట్లో కొన్ని సిమ్ కార్డులు, ఉగ్రవాదాన్ని ప్రేరేపించే పుస్తకాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని విశ్లేషిస్తున్నారు. సిమ్ కార్డులు ఎక్కడ కొనుగోలు చేశాడు? ఎలా వినియోగిస్తున్నాడు? ఒక్కో సిమ్ కార్డుతో ఎన్ని వాట్సాప్ గ్రూప్‌ల్లో సభ్యుడిగా ఉన్నాడు? ఏయే విషయాలపై చాటింగ్ చేశాడన్న విషయాలను పరిశీలిస్తున్నారు. ఫోన్ కాల్స్‌కు సంబంధించిన సమాచారం కోసం ఆయా సిమ్ నెట్ వర్క్ సంస్థల నుంచి సేకరించేందుకు అధికారికంగా మెయిల్స్ పెడుతున్నారు. సింధూర్ ఘటన తరువాత పాకిస్థాన్‌లోని తీవ్రవాద సంస్థలతో నూర్ మహమ్మద్ ఎక్కువ సార్లు మాట్లాడినట్లు సమాచారం. నిందితుడు నూర్ మహమ్మద్‌ను పోలీసులు ఉదయం నుంచి సాయంత్రం వరకు విచారించారు. నిందితుడి కుటుంబంలో తగాదాల కారణంగా భార్య.. నూర్ మహమ్మద్‌ను వదిలి వేరుగా ఉంటున్నట్టు- పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే తాడిపత్రిలో ఓ మహిళతో ఇతనికి వివాహేతర సంబంధం ఉన్నట్టుగా గుర్తించిన పోలీసులు.. ఆమె గురించి మధ్యాహ్నం వరకు విచారించారు. పాకిస్థాన్ తీవ్రవాద సంస్థలతో ఆ మహిళకు కూడా ఏమైనా సంబంధాలు ఉన్నాయా?అన్న కోణంలో ప్రశ్నించారు. మార్కెట్ సమీపంలోని సల్మా బిర్యానీ హోటల్ చుట్టపక్కల కూడా నిందితుడికి సంబంధించిన కొంత సమాచారాన్ని పోలీసులు సేకరించారు. నిందితుడు నూర్ పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు, సాయంత్రం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కదిరిలో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. నూర్ అహ్మద్‌కు న్యాయమూర్తి ఈ నెల 29 వరకు రిమాండ్ విధించారు. అనంతరం నిందితుడిని ధర్మవరం పోలీసులు కడప జైలుకు తరలించారు. నూర్ మహమ్మద్‌ను విచారిస్తుండగానే ధర్మవరం ఎర్రగుంట కాలనీకి చెందిన రియాజ్ అనే ఆటో డ్రైవర్ భారతదేశానికి వ్యతిరేకంగా, పాక్‌కు అనుకూలంగా వాట్సాప్ డీపీ పెట్టుకున్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. రియాజ్‌ను కుడా అదుపులోకి తీసుకొని డీఎస్పీ కార్యాలయంలో విచారిస్తున్నారు. అయితే, నూర్ మహమ్మద్‌కు, రియాజ్‌కు సంబంధాలున్నట్లు- పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదనేది సమాచారం.

ఏప్రిల్ 25న పది మంది అనుమానితులను నిఘా వర్గాలు గుర్తించాయని ఐబీ అధికారులు తెలిపారు. విజయవాడలో నలుగురు.. శివారు ప్రాంతాల్లో మరో ఆరుగురిని గుర్తించినట్లు- చెప్పుకొచ్చారు. ఏసీ మెకానిక్లుగా, మసీదుల దగ్గర భిక్షాటన, బడ్డీకొట్లలో పనులు చేస్తూ.. సీమికి పని చేస్తున్నారని పేర్కొన్నారు. జులై 2న అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నట్లు- గుర్తు చేశారు. 30 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలోనే మకాం వేసి ఉన్నట్లు- ఇం-టె-లిజెన్స్ బ్యూరో గుర్తించినట్లు- చెప్పుకొచ్చారు. రాయచోటిలోని కొత్తపల్లి ప్రాంతంలో ఇళ్లు అద్దెకు తీసుకుని చీరల వ్యాపారం చేసుకుంటున్న సోదరులు అబూబకర్ సిద్ధిఖీ, మహమ్మద్ అలీ తెరవెనక భారీ బాంబు పేలుళ్లకు కుట్ర చేసినట్లు- ఐబీ అధికారులు వెల్లడించారు. 2011లో బీజేపీ అగ్రనేత ఎల్కే అడ్వాణీ రథయాత్ర సందర్భంగా మధురైలో బాంబులు పేల్చడానికి కుట్ర చేశారని పేర్కొన్నారు. 1995లో చెన్నైలోని చింతాద్రిపేట హిందూ మున్నాని కార్యాలయంపై బాంబు దాడి కేసులోనూ ఇద్దరు సోదరులు నిందితులుగా ఉన్నట్లు- గుర్తించినట్లు- చెప్పుకొచ్చారు. అదే ఏడాది పార్సిల్ బాంబు పేల్చిన కేసులోనూ.. 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూర్, కేరళ ప్రాంతాల్లో వరసగా ఏడు చోట్ల బాంబు పేలుళ్లు జరిపిన ఘటనలో వీరిద్దరూ ప్రధాన నిందితులను తెలిపారు. మే 18న విజయనగరంలో ఉగ్ర కుట్రలను ఏపీ పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. ఇద్దరు ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్న సిరాజ్, సమీర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఉద్యమకారులనుకునే వాళ్లకు వేలకోట్లు ఎక్కడివి?



మొదటిపేజీ తరువాయి..

కెసిఆర్‌ను ఉద్దేశించి అన్నారు. తాను ఎవరిని కూడా శత్రువుగా చూడనని, తాను శత్రువుగా చూడాలంటే వాళ్లకు స్థాయి ఉండాలని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవి అందేశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని అన్నారు. ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తిగా గూడ అంజన్న, దాశరథి, కాళోజీ, అందేశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న లాంటి కవులు నిలిచారని గుర్తు చేశారు. తనపై తనకు సంపూర్ణ నమ్మకం కలిగిన, కార్యోన్ముఖున్ని చేసే యుద్ధ రంగానికి సిద్ధం చేసిన వ్యక్తి శ్రీకృష్ణుడని అన్నారు. తాను కొంచెం ఓపెన్‌గా మాట్లాడు తానని, ఎక్కువ టైమ్ రాజకీయ కార్యక్రమాలకు ఇస్తానని, ఎందుకుంటే అక్కడ తాము మాట్లాడేదే ఫైనల్ ఉంటుందని అన్నారు. కానీ ఈ పుస్తకావిష్కరణలకు రావాలంటే పరిపడం ప్రిపేర్ అయ్యి రావాలని అన్నారు. కింది స్థాయి నుంచి ఈ స్థాయికి వచ్చానని, ఇంత గొప్ప అవకాశాన్ని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఇచ్చారని అన్నారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని, తనకు వాళ్ల మీద ప్రయోగిస్తే తనకంటే మూర్ఖుడు మరొకరు ఉండరని అన్నారు. తాను కర్మసిద్ధాంతాన్ని నమ్ముతానని, వాళ్ల పాపాన వాళ్లేపోతారని భావిస్తానన్నారు. తన గెలుపుతో గిట్టని వాళ్లకు దుఃఖం వచ్చిందని, తాను సంతకం పెడుతుంటే వాళ్లకు గుండెల్లో రాసినట్టు అయ్యిందని అన్నారు. అందాల పోటీలప్పుడు 109 దేశాల సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాటను పాడించామని, వాళ్లను తెలంగాణ తల్లి ముందు మోకరించామని అన్నారు. కట్టడాలు ఎవరైనా కట్టొచ్చని, అందమైన భవనాలు అభివృద్ధి కాదని, పేదలకు సొంత ఇళ్లు ఇచ్చి ఆత్మగౌరవం నిలబెడుతున్నామని అన్నారు. ఒకనాడు సీఎంను చూడాలంటే గొప్ప సన్నివేశం. కానీ ఇప్పుడు ఎప్పుడైనా, ఎవరైనా కలవచ్చని అన్నారు. తాను జడ్పీటీసీ కాగానే కౌన్సిల్ వచ్చిందని, తర్వాత ఎమ్మెల్యే అయ్యానని, తెలంగాణకి రెండో సీఎం అయ్యానని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం అన్నారు. తనకు రాజకీయాల్లో శత్రువులెవరూ లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తాను శత్రువుగా చూడాలన్నా ఆ వ్యక్తికి అంతటి స్థాయి ఉండాలని చెప్పారు. వ్యక్తిగత పగకోసం తన పదవిని అడ్డం పెట్టుకుంటే తనకన్నా మూర్ఖుడు ఇంకొకరు ఉండరని చెప్పారు. శత్రువులకు తన గెలుపే అసలైన శిక్ష అని అన్నారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానన్నారు సీఎం రేవంత్.. ఎవడి పాపాలకు వాడే బలైపోతారని చెప్పారు. .తనకు అన్ని చట్ట సభల్లో పనిచేసిన అనుభవం ఉందన్నారు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని.. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరినప్పుడే అసలైన విజయం అని అన్నారు. నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరని..సర్వం కోల్పోయినా లక్ష్యం వైపు వెళ్తారని చెప్పారు రేవంత్. ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకు అన్ని వేల కోట్లు- ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణతో పేగు బంధం,పేరు బంధం అన్నీ తెంచుకున్నారని విమర్శించారు. దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో అన్నీ కోల్పోయారని అన్నారు.


## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ. బి. ప్రతాప్ శేఖర్ తండ్రి శ్రీ. బి. ముత్తయ్య, షెడ్యూల్ లో SRO వద్ద, శ్రీ. రవేలు ముత్యాలు తండ్రి లేట్ నర్సయ్య ద్వారా శ్రీ. ఉ. సత్యనారాయణ తండ్రి లేట్ బి. భూమయ్య గారికి అనుకూలంగా క్రింద పేర్కొన్న ఆస్తి షెడ్యూల్ కు సంబంధించిన, ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్(లింక్)డాక్యు. నెం.8234/2004ను పోగొట్టుకోవడం జరిగింది. పైన పేర్కొన్న ఆస్తి షెడ్యూల్ కు సంబంధించిన దాఖలుచేయనున్న ఎవరైనా కనుగొంటే, వారిని క్రింద పేర్కొన్న కార్యాలయానికి తెలియజేయవచ్చు / అప్పగించవచ్చు. ఇంకా నా క్లయింట్ షెడ్యూల్ లో పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందాలనుకుంటున్నారు. పేర్కొన్న లావాదేవీపై ఎవరికైనా ఏదైనా క్లెయిమ్ / అభ్యంతరం / వివాదం ఉంటే, ఈ ప్రకటన తేదీ నుండి 15 (పదిహేను) రోజుల్లోపు దిగువ సంతకందారుకి తెలియజేయవచ్చు, లేకుంటే, తదుపరి క్లెయిములు / అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు నా క్లయింట్ ముందుకు కొనసాగడం జరుగుతుంది.

**ఆస్తి షెడ్యూల్**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, తెంగిచెర్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ద్వారకా నగర కాలనీ, ఫేజ్- IV, సర్వే నంబర్లు 76/6 నుండి 76/16 వరకు ఉన్న ఓపెన్ ప్లాట్ నంబర్ 46, వద్ద 103 చదరపు గజాల విస్తీర్ణంలోని యావత్తు మరియు సరిహద్దు: **ఉత్తరం:** ప్లాట్ నంబర్ 47, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** ప్లాట్ నంబర్ 54, **పశ్చిమం:** 25' వెడల్పు గల రోడ్డు.

**P. సంతోష్ కుమార్, అడ్వకేట్**
**#1-8-506/2/A/1, అద్నాన్ ఛాంబర్స్,**
**ప్రకాష్‌నగర్, బేగంపేట్**
**సికింద్రాబాద్ - 500016.**
**సెల్ : 09440067560**


# మేడిగడ్డను కూల్చే కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థలో విచారణ జరిపించాలి డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయని ఆర్ఎస్పీ ఆరోపించారు. తెంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పట్ల సంచలన ఆధారాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. 2023వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన సాయంత్రం 6:20 గంటలకు, మేడిగడ్డ పిల్లర్ల వద్ద భారీ శబ్ధాలు వచ్చాయని మేడిగడ్డ అసిస్టెంట్ ఇంజనీర్ రవికాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు 2023 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఆ ఎఫ్ఐఆర్ పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆర్ఎస్పీ నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారు. ప్రాజెక్టు పిల్లర్‌కు పగుళ్లు రావు.. క్రస్ట్ గేట్లకు వస్తే రావొచ్చేమో. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పిల్లర్లకు కూడా పగుళ్లు రావు.. ఉష్ణోగ్రత తేడాతో గోడలకు పగుళ్లు వస్తాయి కానీ కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక్కటే 20వ నెంబర్ పిల్లర్‌కి క్రాక్ వచ్చిందంటే, కచ్చితంగా బ్లాస్ట్ జరిగిందనే అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఏమాత్రం వరద లేని సమయంలో మేడిగడ్డ బ్యారేజీ ఎలా కుంగిపోయింది.. అది కూడా ఒక్క పిల్లరే ఎలా కుంగిపోతుంది. 2022లో రికార్డు స్థాయిలో వరదలు వచ్చినా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు తట్టు-కున్నాయి. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ మాత్రమే ఎందుకు కుంగిపోయింది. కిషన్ రెడ్డి లేఖ రాయగానే ఎన్‌డీఎస్‌ఏ వచ్చింది. ఉత్తరాఖండ్‌లో మొత్తం డ్యామ్ కొట్టు-కునిపోతే ఎందుకు ఎన్డీఎస్ఏ అక్కడికు వెళ్లలేదు. మేడిగడ్డ వద్ద పేలుళ్ల శబ్దాలపై ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడలేదు. మహదేవ్‌పూర్ పోలీసులు వెంటనే విచారణ చేసి ఉ




ండాలి. అసాంఘిక శక్తులు రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇంకా ఎవరైనా అనేది తేల్చాలి. ఈ ముగ్గురి మొబైల్ ఫోన్స్ డేటా చెక్ చేస్తే వెంటనే దొరికేవాళ్ళు . భూపాలపల్లి పోలీసులు అప్పుడు వెంటనే పిల్లర్ల శాంపిల్స్, భూమి శాంపిల్, అక్కడ ఉండే మీటర్ రీడింగ్స్, సిస్మిక్ డేటా, కాల్ డీ-టె-యిల్స్ తీసుకొని ఉండాల్సింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. పిల్లర్లకు ఎక్కడా క్రాక్ రాదని ఇంజనీరింగ్ నిపుణులు చెప్తున్నారు. దీని వెనుక రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఉన్నారా లేదా అనేది సిట్ ఏర్పాటు- చేసి తేల్చాలి. అసలు అక్కడ చిన్నస్థాయిలో ఏమైనా భూకంపాలు వచ్చాయా లేదా అనేది తేల్చాలి. పేలుళ్ల కోణంలో ఎందుకు విచారణ జరగలేదు. పేలుళ్లపై ఇప్పటివరకు ఎవరి స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.

# పాక్ వరద మృతులు 321కి చేరిక

మొదటిపేజీ తరువాయి..



గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా రెండు రోజుల్లోనే 321 మంది మరణించినట్లు- అధికారులు వెల్లడించారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది చనిపోయినట్లు- ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం పేర్కొంది. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ విధ్వంసం చోటు-చేసుకుంది. వరదల కారణంగా పదుల సంఖ్యలో భవనాలు, పాఠశాలలు దెబ్బతిన్నాయి. పలు వంతెనలు కూడా కొట్టు-కుపోయాయి. అనేక రహదారులు జలదిగ్బంధమయ్యాయి. వరదల్లో అనేక మంది గల్లంతైనట్లు- అధికారులు వెల్లడించారు. వీరికోసం ముమ్మర గాలింపు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు దాదాపు 2వేల మందితో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. మరోవైపు పాక్‌లోని మరిన్ని ప్రాంతాలకు భారీ వర్ష ముప్పు ఉన్నట్లు- స్థానిక వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.


## క్లిక్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లిమిటెడ్ (Clix)

రిజిష్టర్డ్ కార్యాలయం: W2/14, మొదటి అంతస్తు, వెస్ట్ పటేల్ నగర్, ఢిల్లీ, 110008

**స్వాధీనం నోటీసు**
(అనుబంధం IV) రూల్ 8(1)

అయితే క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లి.(Clix) యొక్క అధీకృత అధికారిగా, కంపెనీల చట్టం, 1956 కింద సక్రమంగా స్థాపించబడి నమోదు చేయబడిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ, W2/14, మొదటి అంతస్తు, వెస్ట్ పటేల్ నగర్, ఢిల్లీ, 110008 వద్ద రిజిస్టర్డ్ కార్యాలయాన్ని కలిగి ఉన్నారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) (ఇకపై "చట్టం"గా సూచిస్తారు) నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని నియమం 3తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కింది రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత/హామీదారుడు పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన రూల్ 8 ప్రకారం క్రింద పేర్కొన్న తేదీతో అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు "క్లిక్స్" మరియు దానిపై వడ్డీ ఇతర ఛార్జీలకు లోబడి ఉంటాయి. సెక్యూర్డ్ ఆస్తిని రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత శ్రద్ధ వహించాలని కోరుతున్నాము.

**1. శ్రీ రాంబాబు సాగంటి S/o కొమరయ్య సాగంటి, 2. శ్రీమతి సాగంటి మల్లేశ్వరి C/o సాగంటి రాంబాబు, 3. M/S శ్రీ బాలాజీ ఎగ్స్ సప్లయ్స్ దాని ప్రొప్రైటర్ ద్వారా అందరి నివాసం** హౌస్ నెం. 4-99/15, బోగారం అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ దగ్గర- మేడ్చల్-మల్కాజ్‌గిరి తెలంగాణ-501301, **క్ర.సం.1 & 2 ఇక్కడ కూడా** - ప్లాట్ నెం. 103, కృపా ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ వెనుక, బోగారం, కీసర, Vtc: బోగారం, Po బోగారం, ఉప జిల్లా: కీసర, జిల్లా: మేడ్చల్-మల్కాజ్‌గిరి, రాష్ట్రం: తెలంగాణ-501301, **ఇక్కడ కూడా**-ప్లాట్ నం. 1-1, బోగారం, బోగారం గ్రామం, బోగారం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, తెలంగాణ-501301.


**డిమాండ్ నోటీసు తేదీ:** 04.04.2025, **స్వాధీనత తేదీ:** 12.08.2025
**డిమాండ్ నోటీసు ప్రకారం అమౌంట్** : 03.03.2025 నాటికి రూ. 72,15,717.44/-

**తనఖా ఆస్తులు: ఆస్తి నం. 1 -** రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, బోగారం గ్రామం మరియు గ్రామపంచాయతీ, సర్వే నం. 06 & 14 "కృపా ఎన్‌క్లేవ్"లో విస్తీర్ణం 190.00 చదరపు గజాలు 158.84 చ.మీటర్లకు సమానమైన ప్లాట్ నం. 103 యొక్క యావత్తు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 104, దక్షిణం: ప్లాట్ నం. 102, తూర్పు: ప్లాట్ నం. 118, పడమర: 25'-00" వెడల్పు రోడ్డు, **ఆస్తి నం. 2 -** రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, బోగారం గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నం. 06 & 14 "కృపా ఎన్‌క్లేవ్"లో ప్లాట్ నం. 104, విస్తీర్ణం 190.00 చదరపు గజాలు 158.84 చదరపు మీటర్లకు సమానమైన మొత్తం భూభాగం సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 105, దక్షిణం: ప్లాట్ నెం. 103, తూర్పు: ప్లాట్ నెం. 117, పడమర: 25'-00" వెడల్పు రోడ్డు.

**ప్రదేశం: రంగారెడ్డి, తేదీ: 12.08.2025** **అధీకృత అధికారి, క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లిమిటెడ్**


# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

మొదటిపేజీ తరువాయి..




ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు- చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా.. వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణించాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంగా టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థం కలిగిన దేశమే..! వీరి భేటీ- సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.


## CSB Bank — Trusted Heritage Smart Future

## PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders,in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 26th August, 2025 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discreation of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs.

| S. No. | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 15/08/2025 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | **HYDERABAD** | | | | |
| 1 | Dawood Baig | 3397822 | 001 | 65,023.00 | 14.40 |
| 2 | Zaheda Begum | 4171268 | 001 | 1,12,725.73 | 24.70 |
| | **SECUNDERABAD** | | | | |
| 3 | Grace Aparajitha Yakara | 7506477 | 001 | 37,76,026.12 | 605.80 |
| 4 | Gutha Sarath Chandra | 8352342 | 001 | 7,87,389.96 | 129.60 |
| 5 | Hamsanabada Ravindra Chary | 8226366 | 001 | 39,005.00 | 6.30 |
| 6 | Hanumanlal Sirvi | 3395020 | 007 | 4,83,544.57 | 90.69 |
| 7 | Jangili Veeranjaneyulu | 2731638 | 001 | 44,585.00 | 7.30 |
| 8 | John Kiran Mukthipudi | 7463919 | 003 | 48,97,911.55 | 785.70 |
| 9 | Leeladevi Sirvi | 3507689 | 001 | 1,55,013.00 | 25.00 |
| 10 | Mahaveer Chand | 8112126 | 001 | 87,902.88 | 14.20 |
| 11 | Malekpetolu Rajesh | 4305181 | 001 | 34,795.00 | 9.50 |
| 12 | Merugu Annamani | 2874122 | 001 | 2,22,648.00 | 49.90 |
| 13 | Mohammed Ansar | 7967113 | 001 | 30,383.00 | 4.90 |
| | **KUKATPALLY** | | | | |
| 14 | Akkala Reddy Rajasekhar Reddy | 4339217 | 001 | 4,79,536.99 | 102.00 |
| 15 | Ashok Kumar Kumawath | 3782186 | 002 | 1,08,479.00 | 21.70 |
| 16 | Challuri Vyshnavi | 8238048 | 001 | 6,29,075.40 | 137.00 |
| 17 | Gujja Amarender Reddy | 7534725 | 001 | 16,31,363.00 | 263.20 |
| 18 | Guttula Durga Laxmi | 8122795 | 001 | 10,99,196.20 | 278.00 |
| 19 | Kalam Divya Reddy | 7781960 | 001 | 16,61,265.00 | 268.50 |
| 20 | Kaluram Sirvi | 3982238 | 001 | 1,42,941.20 | 28.50 |
| 21 | Koneru Vidyulatha | 7355151 | 002 | 33,97,656.06 | 714.10 |
| 22 | Matta Murali Venkata Krishna | 7407646 | 001 | 1,34,312.91 | 27.90 |
| 23 | Nagavelli Srinath | 3844525 | 001 | 2,11,795.21 | 41.80 |
| 24 | Natharam | 7418316 | 002 | 1,86,329.00 | 37.10 |
| 25 | Nathuram Choudhary | 3863449 | 003 | 7,15,648.77 | 141.80 |
| 26 | O Anuradha | 7987216 | 001 | 12,44,745.70 | 257.10 |
| 27 | Raja Ram Prajapat | 3785761 | 002 | 1,13,677.78 | 23.20 |
| 28 | Reddimalla Anil Kumar | 4950631 | 002 | 1,11,743.81 | 22.80 |
| 29 | Sachin Choudhary | 7059380 | 008 | 5,99,854.75 | 137.80 |
| 30 | Surender Singh Rajput | 7084325 | 001 | 35,991.94 | 9.00 |
| 31 | Surendra Kumar | 3947921 | 005 | 3,63,593.95 | 72.80 |
| 32 | Tanguturi Venkata Rajesh | 2875143 | 001 | 2,50,275.05 | 49.30 |
| | **A S RAO NAGAR** | | | | |
| 33 | Botte A Maradona | 7292344 | 001 | 49,806.50 | 7.90 |
| 34 | Gottimukkula Ashwini | 4908265 | 001 | 1,55,131.00 | 27.50 |
| 35 | Hema Sharma | 4300741 | 002 | 10,06,316.00 | 188.70 |
| 36 | K B Sarala | 4980720 | 001 | 3,79,038.50 | 64.50 |
| 37 | K Rajanikanth | 7919588 | 001 | 3,72,994.00 | 63.70 |
| 38 | Kanaram Choudhary | 7294249 | 001 | 1,55,085.67 | 29.00 |
| 39 | Mamidi Krishna Chaitanya | 4584455 | 002 | 3,01,343.00 | 48.60 |
| 40 | R Aravind Kumar | 7572857 | 001 | 14,61,943.73 | 305.70 |
| 41 | Raju Ram Bharpa | 7280367 | 001 | 1,69,127.10 | 33.50 |
| 42 | Ranga Rammohan | 7624133 | 001 | 29,65,267.78 | 475.30 |
| 43 | Rupa Ram Sirvi | 7329503 | 048 | 28,10,703.10 | 551.98 |
| 44 | S Rakesh | 4400825 | 034 | 23,41,585.53 | 465.89 |
| 45 | Velaga Venkatalakshmi | 4874552 | 001 | 3,88,744.00 | 62.90 |
| 46 | Vemula Mahesh | 4600495 | 001 | 1,96,387.00 | 34.50 |
| 47 | Venkat Ramana Dasari | 7742459 | 001 | 1,38,159.00 | 22.40 |
| | **UPPAL** | | | | |
| 48 | Peram Manjula | 7954818 | 001 | 27,742.00 | 6.00 |
| 49 | Sankarapu Durgambica | 8238711 | 001 | 6,33,459.00 | 102.40 |
| 50 | Vajja Narasimha | 7769106 | 001 | 76,017.00 | 12.30 |
| 51 | Yedulla Priyanka | 8235696 | 001 | 2,07,620.00 | 35.30 |
| | **WARRANGAL** | | | | |
| 52 | Abhishek Gajjala | 4716102 | 001 | 1,35,285.50 | 23.00 |
| 53 | Addulapuram Charan Kumar | 4652630 | 001 | 53,763.94 | 12.70 |
| 54 | Adla Prasanna Kumar | 4921969 | 001 | 72,595.89 | 15.10 |
| 55 | Allam Akhil Goud | 7793644 | 001 | 6,63,791.38 | 131.00 |
| 56 | Allam Nikhila | 7705945 | 001 | 9,93,231.23 | 197.20 |
| 57 | Allam Ramesh | 7670973 | 001 | 5,18,917.83 | 100.00 |
| 58 | Anil Kadari | 5004845 | 001 | 1,79,263.00 | 32.40 |
| 59 | Ashrafuddin Syed | 5010135 | 001 | 2,09,628.50 | 35.90 |
| 60 | Barupati Shankar | 4274609 | 001 | 2,23,679.00 | 36.40 |
| 61 | Beularani Koduri Chiluka | 7522252 | 002 | 3,42,801.83 | 59.60 |
| 62 | Bolla Rajkumar | 5030981 | 002 | 3,69,344.00 | 61.90 |
| 63 | Bommera Yadagiri | 4654695 | 001 | 52,239.44 | 11.00 |
| 64 | Chirra Rajamani | 5028623 | 001 | 1,60,163.00 | 27.90 |
| 65 | Dasari Prakash | 4880990 | 001 | 77,527.50 | 15.30 |
| 66 | Fahima Begum | 7928977 | 001 | 1,36,955.50 | 23.50 |
| 67 | George | 7972546 | 001 | 1,39,843.27 | 24.40 |
| 68 | Goli Anitha | 7717230 | 001 | 4,98,991.00 | 86.50 |
| 69 | Guguloth Ajay | 4357298 | 001 | 56,410.00 | 11.10 |
| 70 | Gujjeti Goutham | 4550582 | 001 | 4,31,525.00 | 72.60 |
| 71 | Guniganti Chiranjeevi | 5029410 | 001 | 1,85,125.00 | 30.90 |
| 72 | Imamudding Mohmad | 5025978 | 001 | 5,05,415.00 | 83.50 |
| 73 | Jakkula Pramodh Mahajan | 7370895 | 003 | 24,07,570.43 | 419.70 |
| 74 | Jarugula Vijaya Laxmi | 4822627 | 001 | 1,64,476.00 | 27.40 |
| 75 | Kanakam Kathyaeni | 4670780 | 001 | 1,25,758.39 | 24.40 |
| 76 | Kolipaka Sai Prasanna Kumar | 4518406 | 001 | 1,39,852.39 | 24.50 |
| 77 | Kummari Latha | 4893993 | 001 | 1,66,967.00 | 27.90 |
| 78 | Lingampelli Vishnu | 4633901 | 001 | 1,00,058.24 | 19.90 |
| 79 | Mahammad Akbar Pasha | 4897180 | 001 | 2,17,011.00 | 37.80 |
| 80 | Manda Manoj | 5022055 | 001 | 2,03,500.00 | 35.60 |
| 81 | Mohammad Afroz | 4596091 | 001 | 5,34,278.20 | 108.40 |
| 82 | Mohammud Azaruddin | 8241696 | 001 | 5,89,674.00 | 95.40 |
| 83 | Motte Rakesh | 4546920 | 001 | 2,48,711.00 | 41.80 |
| 84 | Mula Akhil | 7973922 | 001 | 4,32,973.39 | 75.20 |
| 85 | Nadigottu Sangeetha | 8232277 | 001 | 10,85,013.00 | 181.00 |
| 86 | Nallagonda Sravan Kumar | 4910101 | 001 | 2,67,400.39 | 51.60 |
| 87 | Pendru Meghana Reddy | 7821596 | 001 | 1,43,493.89 | 27.20 |
| 88 | Polu Adithya Vardhan | 7788786 | 001 | 3,13,327.00 | 52.50 |
| 89 | Pujari Prashanth | 4697789 | 001 | 1,76,692.50 | 30.00 |
| 90 | Rajitha K | 7634876 | 001 | 3,37,538.66 | 66.50 |
| 91 | Rakesh Sangi | 4917719 | 001 | 35,006.44 | 8.00 |
| 92 | Sakinala Ramesh | 4592830 | 001 | 83,014.83 | 19.00 |
| 93 | Sangaraboina Umesh | 7393219 | 001 | 21,44,708.44 | 363.00 |
| 94 | Seesala Laxmi | 5024350 | 001 | 1,92,698.00 | 31.30 |
| 95 | Shaik Vaseem | 4854913 | 004 | 4,66,135.00 | 94.30 |
| 96 | Srinivas Gabbeta | 4885572 | 001 | 1,80,771.50 | 30.30 |
| 97 | Suram Tejasri | 4876746 | 001 | 1,05,658.50 | 17.80 |
| 98 | Thallapally Vijay Kumar | 4264551 | 001 | 1,44,441.52 | 26.50 |
| 99 | Thoutreddy Ranjith Reddy | 8132522 | 001 | 72,905.67 | 14.50 |
| 100 | Vallala Srikanth | 7874870 | 001 | 64,123.00 | 11.00 |
| 101 | Vogilishetty Madhavi | 5030677 | 001 | 4,57,949.00 | 76.90 |
| | **S R NAGAR** | | | | |
| 102 | Amruthavaakkula Venkata Sita Rama Kiran | 8238133 | 001 | 8,67,619.00 | 140.00 |
| 103 | Attamuri Durga Prasad | 8238775 | 001 | 2,74,917.00 | 44.50 |
| 104 | Banda Padma | 7534059 | 001 | 6,51,502.00 | 107.00 |
| 105 | Kaduduri Yellareddy | 4543991 | 001 | 96,604.00 | 16.00 |
| 106 | Kuntanur Prakash | 8223531 | 001 | 6,57,351.00 | 106.00 |
| 107 | Pasumarthi Rajesh | 7977428 | 001 | 2,53,026.00 | 41.00 |
| 108 | Praveen Kumar Maneyam | 7665227 | 001 | 99,101.75 | 16.00 |
| 109 | Punjari Rajesh Narayan | 7028096 | 001 | 14,87,545.00 | 240.50 |
| 110 | Shaik Reshma Begum | 8238222 | 001 | 3,28,477.00 | 53.00 |
| | **PRAGATHI NAGAR** | | | | |
| 111 | Abdul Asadkhan | 4416962 | 001 | 4,37,680.50 | 82.70 |
| 112 | Chinthakunta Gangireddy | 7397504 | 002 | 2,96,645.44 | 63.10 |
| 113 | Mahendra Kumar | 7360364 | 005 | 9,01,135.15 | 169.20 |
| 114 | Pailla Thapan Datha | 8124136 | 001 | 1,65,780.00 | 28.00 |
| | **STATION GANPUR** | | | | |
| 115 | Abbaraboina Laxmi | 4748536 | 001 | 1,13,699.44 | 25.30 |
| 116 | Angadi Rajender | 7969943 | 002 | 8,92,982.50 | 149.50 |
| 117 | Ashok Changal | 7585832 | 002 | 87,900.31 | 18.90 |
| 118 | Chilagani Vinitha | 4673940 | 001 | 36,120.66 | 7.50 |
| 119 | Devada Bhawarlal | 4493997 | 002 | 1,39,809.71 | 28.00 |
| 120 | Edunuri Mounika | 5026621 | 001 | 2,03,424.50 | 33.00 |
| 121 | Gade Prashanth | 5025915 | 001 | 1,06,068.36 | 21.00 |
| 122 | Gadhari Sayyad | 4652539 | 001 | 65,118.50 | 10.70 |
| 123 | Gattu Rajesh | 4828391 | 002 | 1,23,057.50 | 20.60 |
| 124 | Gattu Renuka | 4638774 | 001 | 70,825.50 | 11.50 |
| 125 | Gudelli Anitha | 4862018 | 001 | 1,82,828.50 | 31.50 |
| 126 | Kadamanchi Yakaiah | 4860287 | 001 | 84,174.44 | 23.00 |
| 127 | Kolipaka Sateesh | 4560619 | 001 | 80,244.00 | 13.00 |
| 128 | Madhukar Jonnala | 5024741 | 001 | 1,98,193.00 | 32.00 |
| 129 | Naaragoni Rama | 4876136 | 001 | 1,23,150.00 | 20.00 |
| 130 | Naraboina Ratnakar | 4681249 | 001 | 54,767.77 | 13.00 |
| 131 | Neerati Rathnakar | 4881209 | 001 | 1,53,764.00 | 25.10 |
| 132 | Palakurthi Ashwini | 5029111 | 001 | 60,501.50 | 9.80 |
| 133 | Palakurthi Nagaraju | 4582216 | 001 | 1,21,404.50 | 19.80 |
| 134 | Rudhrarapu Jashuva | 4697016 | 001 | 81,643.00 | 14.70 |
| 135 | Thallapalli Sai Kumar | 5024455 | 001 | 1,21,233.00 | 19.60 |
| 136 | Yedla Yadaiah | 4983064 | 001 | 98,582.85 | 19.70 |
| | **ASWARAOPETA** | | | | |
| 137 | Alladi Sai Narasimha Swami | 7814169 | 001 | 92,462.00 | 14.90 |
| 138 | Goudi Ramadevi | 4876317 | 001 | 1,82,745.00 | 29.50 |
| 139 | Jakkulu Vasu | 5021166 | 001 | 62,153.00 | 10.00 |
| 140 | Kodapaka Lakshmi Pathi | 7715974 | 001 | 98,653.25 | 16.40 |
| 141 | Naram Dileep Kumar | 7714333 | 001 | 1,92,222.00 | 32.00 |
| 142 | Nirmala Godhuma | 7729947 | 001 | 94,233.50 | 15.00 |
| 143 | Pallela Ramya Krishna | 5027794 | 001 | 70,754.00 | 11.50 |
| 144 | Rajinala Krishna | 7683761 | 001 | 1,35,716.00 | 22.00 |
| 145 | Ravula Padma | 4886761 | 001 | 2,14,514.00 | 35.00 |
| 146 | Shaik Meera Thunnisha | 5027501 | 001 | 1,47,993.00 | 25.30 |
| 147 | Vanaparthy Rakesh | 4112274 | 001 | 7,15,560.00 | 115.70 |
| | **SHAMSHABAD** | | | | |
| 148 | Bandoni Jagadishwar Goud | 7944342 | 001 | 4,08,002.00 | 65.80 |
| 149 | Pathayara Rajitha | 8240504 | 002 | 6,30,762.00 | 102.00 |
| 150 | Pathayara Yadagiri | 8229534 | 001 | 4,13,575.00 | 66.70 |
| 151 | Srimanthala Ashok | 7669887 | 002 | 9,81,777.46 | 165.47 |
| | **KARIMNAGAR** | | | | |
| 152 | Areti Vivek | 5023383 | 002 | 99,711.00 | 16.80 |
| 153 | Eshwaroju Bhaskarachary | 7755901 | 001 | 88,651.16 | 15.10 |
| 154 | Jillella Aravind | 7810375 | 001 | 1,36,669.00 | 21.60 |
| 155 | Karabooja Pranay Teja | 4909895 | 001 | 77,373.50 | 12.50 |
| 156 | Kothakonda Manideep Kumar | 4861961 | 002 | 3,30,519.50 | 55.50 |
| 157 | Kurra Sampath Kumar | 7795371 | 001 | 1,32,303.00 | 22.30 |
| 158 | Maddiveni Venkatesh | 5028316 | 001 | 1,24,561.00 | 20.10 |
| 159 | Pappula Sai Ram | 7882522 | 001 | 3,37,788.50 | 54.60 |
| 160 | Vadluri Sunitha | 8224875 | 001 | 3,12,502.00 | 49.30 |
| | **JANGAON** | | | | |
| 161 | Ambati Anitha | 4918143 | 001 | 1,48,886.00 | 24.10 |
| 162 | Bodagam Linga Reddy | 4889433 | 001 | 1,19,398.00 | 19.50 |
| 163 | Boddu Sharada | 4624885 | 001 | 1,53,685.00 | 25.40 |
| 164 | Dachapalli Krishna | 4608050 | 001 | 1,74,029.50 | 28.00 |
| 165 | Edulakanti Parashu Ramulu | 4647691 | 001 | 57,890.25 | 9.90 |
| 166 | Gagillapuram Padma | 7832676 | 001 | 1,91,574.00 | 35.30 |
| 167 | Jakkula Surendar Reddy | 8228043 | 002 | 3,47,989.00 | 56.20 |
| 168 | Kalwala Narsimhulu | 4815523 | 001 | 1,13,130.00 | 18.40 |
| 169 | Koneti Srinivas | 4893755 | 001 | 1,68,448.00 | 27.10 |
| 170 | Mabbu Bhaskar | 4918857 | 001 | 59,894.00 | 9.70 |
| 171 | Manda Venkataiah | 8237106 | 001 | 3,60,437.00 | 63.30 |
| 172 | Mekala Lavanya | 5020293 | 001 | 1,16,821.00 | 18.80 |
| 173 | Mohammad Yakub | 7796804 | 001 | 1,60,888.00 | 26.00 |
| 174 | Mukkera Yadagiri | 7812281 | 001 | 1,76,567.00 | 30.00 |
| 175 | Nalla Mallaiah | 5001248 | 001 | 27,441.00 | 4.40 |
| 176 | Neeruganti Srikanth | 4725527 | 001 | 1,12,822.00 | 19.00 |
| 177 | Potharla Ashok | 8123656 | 001 | 1,58,573.00 | 25.00 |
| 178 | Shaga Upendar | 5017141 | 001 | 1,51,963.00 | 24.00 |
| 179 | Srinivas Degala | 5024537 | 001 | 4,33,706.00 | 73.80 |
| 180 | Vadyalapu Vanitha | 5017236 | 001 | 1,63,923.00 | 28.40 |
| 181 | Yasaraboina Nagalaxmi | 5016512 | 001 | 1,11,213.00 | 27.00 |
| | **MULUGU** | | | | |
| 182 | Addagudi Raju | 4904356 | 001 | 2,17,123.00 | 42.35 |
| 183 | Bolla Swarna Latha | 4875583 | 001 | 40,590.19 | 14.90 |
| 184 | Chitte Raj Kumar | 5017601 | 001 | 95,627.50 | 15.10 |
| 185 | Gangula Sambaiah | 4726734 | 001 | 1,60,041.89 | 30.04 |
| 186 | Gundla Ramesh | 5021347 | 001 | 1,51,593.00 | 25.72 |
| 187 | Gurrala Rakesh | 4690075 | 001 | 29,508.00 | 4.67 |
| 188 | Kummari Sagar | 4861951 | 001 | 1,05,446.00 | 17.98 |
| 189 | Kurendula Sandeep | 4739675 | 001 | 1,72,458.39 | 35.90 |
| 190 | Madari Vamshi | 4753194 | 001 | 12,06,803.00 | 197.72 |
| 191 | Mirapala Mahendar | 4881144 | 001 | 1,10,202.00 | 19.50 |
| 192 | Neerati Prabhakar | 5026966 | 001 | 1,52,939.00 | 24.66 |
| 193 | Nethi Mounika | 5030966 | 001 | 27,392.00 | 4.77 |
| 194 | Renukuntla Mounika | 5029800 | 001 | 1,66,272.00 | 28.75 |
| 195 | Rudraboina Anitha | 4926962 | 001 | 27,441.00 | 6.00 |
| 196 | Syed Jani | 4677382 | 001 | 1,39,534.00 | 25.46 |
| 197 | Thota Naveen | 5023674 | 001 | 1,46,433.00 | 25.66 |
| 198 | Valusa Santhosh Kumar | 5030778 | 001 | 1,19,038.00 | 19.23 |
| 199 | Yasmeen Begum | 5014396 | 002 | 2,74,685.00 | 47.97 |
| | **ETURUNAGARAM** | | | | |
| 200 | Bantu Ranjith | 5021130 | 001 | 1,05,660.00 | 17.00 |
| 201 | Chinthakindi Mukundarao | 4698306 | 001 | 1,29,895.50 | 21.00 |
| 202 | Durgam Vishnu Kumar | 5031569 | 001 | 1,17,606.50 | 19.20 |
| 203 | Gaddam Nagamani | 5023172 | 001 | 1,20,616.00 | 19.40 |
| 204 | Koram Srinivas | 4898469 | 001 | 2,85,255.00 | 47.90 |
| 205 | Lotapetala Bikshapathi | 5029317 | 001 | 66,312.50 | 10.70 |
| 206 | Manda Fathima | 4877890 | 001 | 52,764.00 | 13.00 |
| 207 | Mohammed Inthiyaz | 4670284 | 001 | 33,461.50 | 5.40 |
| 208 | Negarikanti Ganapathi | 4884389 | 001 | 39,048.50 | 6.30 |
| 209 | Parvathala Susmitha | 4896281 | 001 | 96,633.50 | 15.70 |
| 210 | Raghu Balije | 4738112 | 001 | 1,26,775.00 | 20.00 |
| 211 | Shaik Is Mail | 5013327 | 001 | 2,03,456.00 | 32.60 |
| 212 | Thokala Kalyani | 4806017 | 001 | 2,04,176.00 | 33.90 |
| 213 | Vavilala Chittibabu | 4718256 | 001 | 1,65,340.00 | 26.60 |
| | **BHUPALAPALLY** | | | | |
| 214 | Alagonda Rajendraprasad | 7852360 | 001 | 1,37,017.50 | 22.10 |
| 215 | Bembadi Madhukar | 5031477 | 001 | 61,823.00 | 10.00 |
| 216 | Burra Raju | 5021931 | 002 | 3,07,768.00 | 49.50 |
| 217 | Burra Ramesh | 4889883 | 001 | 43,529.00 | 7.00 |
| 218 | Chippakurthi Swapna | 7966466 | 001 | 1,29,960.00 | 21.00 |
| 219 | Dodla Ramachandram | 4712640 | 001 | 1,28,486.50 | 20.70 |
| 220 | Durgam Swamy | 5017126 | 001 | 95,099.50 | 15.00 |
| 221 | Edla Chiranjeevi | 5018800 | 001 | 32,097.00 | 5.50 |
| 222 | Karkuri Srinivas | 8232332 | 001 | 3,82,027.00 | 61.50 |
| 223 | Kunadarapu Laxmi Venkatesham | 4727665 | 001 | 1,12,954.50 | 20.10 |
| 224 | M D Rehana | 8160979 | 001 | 2,88,482.00 | 46.50 |
| 225 | Medam Karnakar | 4878530 | 001 | 1,71,244.50 | 27.60 |
| 226 | Mohammed Abdul Kaleem | 4860844 | 001 | 39,070.50 | 6.30 |
| 227 | Nakka Mahesh | 4943591 | 001 | 34,267.50 | 5.50 |
| 228 | Namani Naveen Kumar | 4896975 | 001 | 1,44,186.00 | 24.00 |
| 229 | Nelli Latha | 5028295 | 002 | 2,52,197.50 | 40.70 |
| 230 | Pendala Kumar | 5022278 | 001 | 2,14,456.50 | 34.50 |
| 231 | Pendela Suresh | 5018611 | 001 | 44,224.00 | 7.00 |
| 232 | Poralla Venkateshwarlu | 5021204 | 001 | 2,09,351.50 | 33.70 |
| 233 | Talath Parveen Syed | 5018164 | 001 | 55,380.00 | 8.80 |
| | **LAXMIDEVIPALLI** | | | | |
| 234 | Banoth Veeranna | 5029889 | 001 | 83,902.00 | 18.90 |
| 235 | Chidhumula Anasurya | 5017819 | 001 | 1,23,608.00 | 19.50 |
| 236 | Edla Vikram | 4911107 | 001 | 1,33,056.00 | 21.50 |
| 237 | Ganapavarapu Padma | 5030151 | 001 | 27,290.00 | 4.40 |
| 238 | Goggala Pradeepa | 4908967 | 001 | 40,947.50 | 11.00 |
| 239 | Guguloth Janakiram | 4920130 | 001 | 69,953.00 | 11.30 |
| 240 | Guguloth Vinay | 4897031 | 001 | 2,09,584.00 | 38.80 |
| 241 | Guntamukkala Ramachandar Rao | 5012117 | 001 | 1,31,379.00 | 21.80 |
| 242 | Kasthuri Kesari Venna | 7732735 | 001 | 7,22,650.00 | 129.90 |
| 243 | Madakam Susmitha | 7995650 | 001 | 85,230.00 | 13.70 |
| 244 | Madem Venkat Sagar | 4998221 | 001 | 61,907.00 | 10.00 |
| 245 | Mamidi Kavitha | 4762756 | 001 | 72,890.60 | 11.70 |
| 246 | Mandaloju Narendra Kumar | 4649566 | 001 | 3,17,141.00 | 50.00 |
| 247 | Mohammad Rasheed | 4717098 | 001 | 1,37,173.00 | 22.10 |
| 248 | Panam Ajay Kumar | 4862546 | 001 | 28,949.89 | 17.00 |
| 249 | Pradeepta Kesari Venna | 7910086 | 001 | 1,44,946.00 | 23.30 |
| 250 | Punem Venkateswarlu | 5027394 | 001 | 34,144.50 | 5.50 |
| 251 | Sanapa Ravi Kumar | 5029383 | 001 | 58,910.00 | 9.50 |
| 252 | Shaik Abbas | 5012858 | 001 | 81,693.00 | 13.20 |
| 253 | Shaik Ameedha Begum | 8184451 | 001 | 2,22,035.00 | 35.80 |
| 254 | Shaik Rabiya | 7976077 | 001 | 72,450.00 | 11.70 |
| 255 | Shaik Yakub | 8215064 | 001 | 1,38,167.00 | 23.10 |
| 256 | Siliveri Lavanya | 5025982 | 001 | 1,06,768.00 | 17.20 |
| 257 | Tatikonda Bharath Chowdhary | 7886199 | 001 | 20,76,829.00 | 336.00 |
| 258 | Thurpati Ramarao | 4678582 | 002 | 5,95,690.00 | 95.90 |
| 259 | Yasarapu Ram Kalyan | 4687433 | 001 | 30,444.00 | 4.80 |
| 260 | Yenugula Pavan Kumar | 7920624 | 001 | 16,02,953.00 | 257.90 |
| 261 | Yerramaneni Sowmya | 4874309 | 001 | 35,464.00 | 5.70 |
| | **MANUGURU** | | | | |
| 262 | Aavala Sai Kiran | 5020238 | 001 | 1,48,485.00 | 23.90 |
| 263 | Beera Manohar | 4884861 | 001 | 27,432.00 | 4.40 |
| 264 | Beerelli Bharathi | 4797311 | 001 | 85,425.66 | 14.30 |
| 265 | Berelli Vasu | 4863926 | 001 | 29,527.00 | 5.00 |
| 266 | Bokka Hema Radha | 8215824 | 001 | 1,53,414.00 | 27.00 |
| 267 | Chandrasekhar Chandala | 4751539 | 001 | 1,70,993.00 | 27.70 |
| 268 | Choppara Kanthi Bhushanam | 5017377 | 001 | 2,14,274.00 | 33.90 |
| 269 | Choppara Raj Kumari | 5017393 | 001 | 1,41,789.00 | 22.90 |
| 270 | Duggireddy Ramya | 8220946 | 001 | 7,51,140.00 | 117.40 |
| 271 | G Bujjibabu | 5023148 | 001 | 1,39,610.00 | 22.50 |
| 272 | Gajjala Leeladhar Reddy | 8212734 | 001 | 4,67,727.00 | 77.70 |
| 273 | Gandla Ashok | 5014501 | 001 | 90,916.00 | 16.00 |
| 274 | Gundi Shirisha | 5028578 | 001 | 83,237.00 | 13.50 |
| 275 | Kadali Thriumurthulu | 5012822 | 001 | 1,53,900.00 | 25.60 |
| 276 | Kamperla Nageswara Rao | 8147507 | 001 | 29,955.50 | 5.10 |
| 277 | Kavati Kalyani | 4764747 | 001 | 1,22,267.00 | 19.80 |
| 278 | Marri Archana | 4898535 | 001 | 1,09,907.00 | 18.90 |
| 279 | Matta Vinod Kumar | 4892186 | 001 | 43,800.00 | 7.10 |
| 280 | Munigela Bhavani | 5006426 | 001 | 54,472.00 | 8.80 |
| 281 | Navara Sathish | 5018819 | 001 | 61,342.00 | 10.00 |
| 282 | Nimmagada Koti Babu | 8163444 | 001 | 1,35,781.50 | 22.00 |
| 283 | Padigela Samba Shiva Rao | 5026197 | 001 | 63,179.00 | 10.20 |
| 284 | Pamula Santhosh Kumar | 8203241 | 001 | 2,69,486.00 | 44.00 |
| 285 | Panala Laxma Reddy | 7951917 | 001 | 2,65,483.00 | 42.10 |
| 286 | Ravula Narasimha Rao | 4894241 | 002 | 4,59,396.00 | 73.80 |
| 287 | Singaraboina Manjula | 5017902 | 001 | 1,02,269.00 | 16.80 |
| 288 | Sonde Ganapathi Rao | 4991325 | 001 | 2,80,754.00 | 48.00 |
| 289 | Surapaka Siva Krishna | 7958506 | 001 | 9,47,119.00 | 153.30 |
| 290 | V N Harish | 5020280 | 001 | 2,18,252.00 | 35.20 |
| 291 | Vankudoth Venkanna | 5031148 | 001 | 55,470.00 | 9.50 |
| 292 | Vemuri Prasanna Kumari | 5026041 | 001 | 29,900.00 | 5.70 |
| | **CHANDRUGONDA** | | | | |
| 293 | A Jhansi | 4894886 | 001 | 58,323.00 | 9.50 |
| 294 | Alla Subbarao | 4885097 | 001 | 1,11,317.50 | 18.00 |
| 295 | Banoth Chandu | 4842923 | 001 | 29,536.00 | 4.80 |
| 296 | Bathula Bhavani | 5031521 | 001 | 27,217.00 | 4.40 |
| 297 | Bhukya Veeru | 4851183 | 001 | 1,66,671.50 | 28.50 |
| 298 | Challa Madhu | 5029454 | 001 | 31,541.50 | 5.10 |
| 299 | Islavath Rambabu | 5021218 | 001 | 1,20,293.50 | 19.55 |
| 300 | Kampasati Chandrakala | 4887646 | 001 | 1,36,709.00 | 22.60 |
| 301 | Kunja Sujatha | 5024657 | 001 | 1,09,241.50 | 19.00 |
| 302 | Nunavath Krishna | 7959263 | 001 | 3,98,072.50 | 70.00 |
| 303 | Talaari Kantha | 5030152 | 001 | 1,07,806.00 | 19.00 |
| 304 | Thati Ramachandra Rao | 7896566 | 001 | 2,18,134.00 | 35.30 |
| | **TEKULAPALLI** | | | | |
| 305 | Jatoth Ganesh | 5067288 | 001 | 1,06,935.50 | 19.80 |
| 306 | Nunavath Veeranna | 4910104 | 001 | 1,84,335.50 | 30.40 |
| | **MULAKALAPALLI** | | | | |
| 307 | Bajjuri Krishnarao | 4777550 | 001 | 54,435.00 | 9.10 |
| 308 | Bandi Lalitha | 4828016 | 001 | 78,546.00 | 13.60 |
| 309 | Bathula Karthik | 8189903 | 001 | 1,51,998.00 | 24.60 |
| 310 | Kondaveeti Rajarao | 7940563 | 001 | 3,31,849.00 | 53.60 |
| 311 | Kondru Yesuani | 4848277 | 001 | 55,688.00 | 13.60 |
| 312 | Nakirikanti Vamshi | 7986926 | 001 | 2,36,195.50 | 38.20 |
| 313 | Nunavathu Hanumantharao | 4866068 | 001 | 1,16,747.00 | 18.80 |
| 314 | Sunnam Gopala Krishna | 4885441 | 001 | 41,406.00 | 6.80 |
| 315 | Vallepu Sathish | 8204853 | 001 | 1,38,973.00 | 22.60 |
| | **SOMAJIGUDA** | | | | |
| 316 | Aruna L | 8226067 | 001 | 65,871.00 | 10.44 |
| 317 | J Priyanka | 7908025 | 001 | 2,76,550.00 | 43.60 |
| 318 | Lopamudra Paul Chowdhury | 5031083 | 001 | 35,315.00 | 5.70 |
| | **KHAMMAM** | | | | |
| 319 | Amgothu Rajeswari | 5028405 | 001 | 1,56,822.00 | 25.30 |
| 320 | Arempula Satyanarayana | 5003265 | 001 | 46,580.00 | 7.50 |
| 321 | Bachala Venkataramana | 5070558 | 001 | 34,627.50 | 6.10 |
| 322 | Chintala Jyothi | 8240957 | 001 | 2,44,506.50 | 39.60 |
| 323 | Jasti Vamshi Krishna | 8237791 | 002 | 5,24,010.00 | 87.30 |
| 324 | Kovvala Mahendhar Nath | 5013389 | 001 | 1,21,657.00 | 19.50 |
| 325 | Maddela Venkata Ramana | 4988702 | 001 | 1,15,825.00 | 19.90 |
| 326 | Pagilla Srinivas Rao | 5018112 | 001 | 41,171.00 | 6.50 |
| 327 | Ponugoti Nandini | 5027986 | 001 | 80,028.50 | 12.90 |
| 328 | Rakhireddy Anantha Reddy | 5026314 | 004 | 42,64,696.50 | 697.40 |
| 329 | Shaik Jareena Begum | 8293309 | 001 | 5,26,043.00 | 95.50 |
| 330 | Shaik Saidulu | 5017376 | 001 | 2,09,173.50 | 33.00 |
| 331 | Syamalapati Laxmi Bharath | 5017309 | 001 | 1,04,583.50 | 16.50 |
| 332 | Tippatla Rajesh | 5031000 | 001 | 1,07,107.50 | 17.30 |
| 333 | Tumma Srinivasa Rao | 5028760 | 001 | 2,15,469.50 | 35.10 |
| 334 | Vaddeboina Krishna Rao | 5019896 | 001 | 1,93,043.00 | 31.10 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in.

**Telangana | 17.08.2025** **Sd/- Authorized Officer, CSB Bank**

## మానవాళికి దిక్సూచి శ్రీకృష్ణుడి భగవద్గీతా జ్ఞానం

### త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కోదాడ ఆగస్టు 16( సాక్ష్యం)

మాయా ప్రపంచంలో చిక్కుకున్న మానవాళికి జగద్గురువు శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీతా జ్ఞానం దిక్సూచి అని త్రైత సిద్ధాంతం, ప్రబోధ





సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం ఆవరణలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుడు 90 సంవత్సరాల వయస్సులో యుద్ధ సమయంలో భగవద్గీత జ్ఞానం బోధించి 5 వేల సంవత్సరాలు దాటినా ఇప్పటి వరకు ఎవరికి అర్థం కాలేదన్నారు. భగవద్గీత అంటే కోర్టులో ప్రమాణం చేయడానికి, శవాల ముందు పెట్టే పాటల క్యాసెట్ గా మారిపోయిన పరిస్థితుల్లో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వివరణ వ్రాసిన త్రైత సిద్ధాంత భగవద్గీత పూర్తిగా నూటికి నూరు శాతం శ్రీకృష్ణుడి నిజభావాన్ని తెలుపుతుందన్నారు. 571 శ్లోకాలతో వెలువడిన త్రైత సిద్ధాంత భగవద్గీత మనిషిలోని అజ్ఞాన అంధకారాన్ని తొలగిస్తుందన్నారు. 18వ తేదీన గ్రామంలో జరిగే కృష్ణప్రతిమ ఊరేగింపును విజయవంతం చేయాలని కోరారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు హాజరై పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. వేడుకల్లో ముత్తవరపు సుబ్బారావు, శైలజ, చందన, వంగాల మహేష్, విజయ, జాస్తి శివరామకృష్ణ, రమ్య, ఉల్లి రాము, అరుణ, సైదా, రాళ్ళబండి రామారావు, శైలజతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున దేవస్థానంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

చౌటుప్పల్ ఆగస్టు 16 (సాక్ష్యం )

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున దేవస్థానంలో యాదవ





సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.అనంతరం అక్కడే ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.హాఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శ్రీకృష్ణుని కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉ ండాలని వారు ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్, ఉపాధ్యక్షులు నల్ల పద్మయ్య యాదవ్, గుణమోని లింగస్వామి యాదవ్, ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్, యాదవ సంఘం చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు ఎర్రసాని సతీష్ యాదవ్, యాదవ సంఘం నాయకులు మార్గం వెంకటేశం యాదవ్, గుణమోని కృష్ణ యాదవ్, మెండే బుచ్చయ్య యాదవ్, ఉబ్బు లింగస్వామి యాదవ్, అధిక సంఖ్యలో యాదవ కులస్తులు పాల్గొన్నారు.

# సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

వరంగల్ ఆగష్టు16(సాక్ష్యం న్యూస్ ) : ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరించి పాలన కొనసాగించడం సిగ్గుచేటని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యు) ఖిలా వరంగల్ ఏరియా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నల్లెల రాజేందర్ అధ్యక్షతన తూర్పు కోటలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను భంగం కలిగించే విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో పాల్గొనకుండా బ్రిటిష్ పాలకులకు వంత పాడిన ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలను పొగడటం మోడీ దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ట్రంపు విధానాలకు అండగా నిలబడుతూ దేశ ప్రజలపై 50 శాతం సుంకాలు విధించిన కనీసం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో రోజురోజుకీ ఆకలి నిరుద్యోగం దారిద్రం ఆత్మహత్యలు పెరుగుతున్న అందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడం, కనీసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలనైనా సరిగా అమలు చేయకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. బీహార్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మాత్రం ఎన్నికల కమిషన్ తో కుమ్మక్కై 65 లక్షల మంది ఓటర్లను తొలగించి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు కుట్ర పన్నిందని ప్రతిపక్షాల పోరాటాలతో సుప్రీంకోర్టు సైతం మొట్టికాయ వేయడం మోడీ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిదర్శనం అన్నారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా వరంగల్ జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించి గత ప్రభుత్వ దారిలోనే పయనిస్తుందన్నారు. సమస్యల పరిష్కారానికి వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రజా ఉద్యమాలే ఏకైక ప్రత్యామ్నాయమని ఆ దిశలో పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు.

వరంగల్ నగరంలోని 35వ డివిజన్ కు చెందిన రచయిత దర్శకుడు చిర్ర రాజేష్ ఖన్నా ఈరోజు పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సమక్షంలో ఎంసిపిఐ(యు) చేరారని పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ తెలిపారు. అలాగే ఖిలా వరంగల్ ఏరియా కార్యదర్శిగా చుంచు జగదీశ్వర్ సహాయ కార్యదర్శి రాజేష్ ఖన్నా ఏరియా కమిటీ సభ్యులుగా నల్లెల రాజేందర్ రాయినేని ఐలయ్య నలివెల రవి ఇట్టినేని మధు కొమ్ము లావణ్య ఎన్నికైనట్లు తెలిపారు. ఈ ఏరియా పరిధిలోని 34 35 36 37 38 డివిజన్లోని సమస్యలపై సర్వే నిర్వహించి పోరాటాల నిర్వహించాలని కోరారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు యగ్గేని మల్లికార్జున్ ఐతం నాగేష్ నగర నాయకులు బాబు రామస్వామి నరహరి బంగారి రామ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట ఆగష్టు 16 (సాక్ష్యం న్యూస్ ) : రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి నర్సంపేట డివిజ న్ లోని ఖానాపురం మండలంలోని అశోక్ నగర్ శివారులో పాకాల చెరువు నుండి వచ్చే వరద నీటి లో లెవల్ కాజ్ వే ను, అలాగె నల్లబెల్లి మండలంలోని లేంకాలపెల్లి గ్రామం వద్ద కాజ్ వే, నర్సంపేట నుండి చెన్నారావుపేట వెళ్లే రహదారిలో ముగ్దుంపుర వద్ద, నర్సంపేట లోని మాదన్నపేట వద్ద కాజ్ వేలను పరిశీలించారు. కాజ్ వే ల వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించి రెడ్ అలర్ట్ గా మారే సూచనలు ఉన్నాయని తెలిపిన నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉ ండాలని, చెరువులలో నీటిమట్టం ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులలో, లో లెవెల్ కాజ్ వే లపై వరద నీరు ప్రవహిస్తున్నందున ప్రజలకు వెళ్లడానికి అనుమతించవద్దని సూచించారు. చెరువులలో ప్రజలను, చేపలు పట్టే వారిని రైతులను, పశు కాపరులను సందర్శకులను అనుమతించవద్దని అన్నారు.

ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉ ండాలన్నారు. విపత్కర పరిస్థితి ఎదురైతే ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు జిల్లాలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువల్ని దాటే ప్రయత్నం చేయకుండా హెచ్చరిక బోర్డులు, పోలీసుల నిఘా ఉంచుతూ ప్రజలకు తగు సూచనలు చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ఆర్డిఓ ఉ మారాణి డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు , జిల్లా పంచాయతీ అధికారి కల్పన, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సేవలు వెలకట్టలేనివి!

సాక్ష్యం న్యూస్, శివంపేట.

శివంపేట మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో కామ్రేడ్ మాజీ శాసనసభ్యులు చిలుముల విఠల్ రెడ్డి 109వ జయంతి సందర్భంగా



వారికి ఘన నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి ,చిలుముల శేష సాయి రెడ్డి ,మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బీసీ నాయకులు బండారి గంగాధర్ గారు. విఠల్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని వారు చేసిన సేవలు మరువలేనియి పేదల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఆ మహనీయుని సేవలు మరువలేనివి వారి యొక్క హయాములో గ్రామ గ్రామాన మూల మూలన ఆయన యొక్క సేవలు నిరుపేదలకు అందించిన గొప్ప మహనీయుడు విఠల్ రెడ్డి గారు. ఆ మహనీయుని సేవలు గుర్తుచేస్తూ ఆయన యొక్క అడుగుజాడల్లో నడుస్తామని ప్రసంగించడం జరిగింది. జై కామ్రేడ్ జై జై కామ్రేడ్. ఈ కార్యక్రమంలో మురళి యాదవ్, మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్. హబీబ్ ఖాన్. చిరంజీవులు. దొబ్బల రాజు. కుమ్మరి నాగరాజు. తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# యుద్ధం నీతిని నేర్పిన గొప్ప ఆదర్శప్రాయుడు శ్రీకృష్ణుడు-మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

సికింద్రాబాద్, ఆగస్టు 16 (సాక్ష్యం) ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో యాదవ విద్యార్థి నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిది గా కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, తెలంగాణ హైకోర్టు న్యాయవాది చలాకాని వెంకట్ యాదవ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూది మెట్ల బాలరాజు యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీలోని విద్యార్థినీ, విద్యార్థులు పెద్దయెత్తున పాల్గొని ఈ వేడుకలని విజయవంతం చేసారు అని వారు తెలిపారు ఉస్మానియా యూనివర్సిటీ విప్లవ రాజకీయాలకు, తెలంగాణ ఉ ద్యమం కి ప్రాణం పోసింది అని, ఇప్పుడు సంస్కృతి సామాజిక ఉద్యమం కి నాంది పలకింది అని వారు తెలిపారు. శ్రీకృష్ణుడు ధర్మం కి, నీతికి, యుద్ధం నీతిని నేర్పిన మహా యుగ పురుషుడు అని వారు కొనియాడారు. విద్యార్థులు భగవద్గీత ను చదవాలి అని, ఇప్పటికి భగవద్గీత సూచనలు ఆచరణ ఉన్నాయి అని వారు తెలిపారు..కృష్ణాష్టమి సందర్భంగా ముందుగా కృష్ణుడు చిత్ర పటానికి పూజలు చేసి, తర్వాత యువత పెద్ద ఎత్తున ఉట్లు కొట్టినారు.ప్రపంచం వ్యాప్తంగా కృష్ణులకు మరియు హిందువుల కి గణనియమైన ప్రాముఖ్యత ను కలిగి ఉంది మరియు ఇది వారి ప్రాంతీయ మరియు సంస్కృత ఆచారాలను బట్టి విభిన్న రూపాలలో జరుపుకుంటారు.హిందువులు కలిసి ఉ పవాసాలు ఉండడటం, పాటలు పాడటం,కలిసి ప్రాద్ది%శీ%చటం, ప్రత్యేక ఆహారం ను తయారు చేసుకోవడం, కలిసి పంచుకోవడం, మరియు విష్ణు,లేదా కృష్ణ దేవాలయం ను సందర్శించుకోవటం ద్వారా జన్మష్టమి జరుపుకుంటారు.శ్రావణ మాసంలో జరిగే కృష్ణాష్టమి సందర్భంగా ప్రజలు పళ్ళు, అటుకులు,బెల్లం కలిపిన వెన్నె, పెరుగు, మీగడలా తో కృష్ణుడు కి నైవేద్యం పెడుతారు. ఉయ్యాలలో కృష్ణుడు ప్రతిమ ను పడుకోపెట్టి ఊపుతూ పాటలు పడుతూ, కీర్తనలు చేస్తారు. పుర విధుల్లో తాళ్ల తో ఉట్టి కట్టల ను పోటీ బడి కట్టి, ఉట్ల తో ఆటలు ఆడుతారు. వీటిని ఉట్ల పండుగ అంటారు. ఈ కార్యక్రమంలో తూము నవీన్ యాదవ్, వీరబోయిన లింగయ్య యాదవ్, కడారి రమేష్ యాదవ్, నూక మధు యాదవ్, వేముల సురేష్ యాదవ్, కార్తీక్ యాదవ్, శివ కుమార్ యాదవ్, శ్రీధర్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్,బొడ్డు లింగస్వామి యాదవ్, నక్క మధు, శ్రీశైలం యాదవ్, శివార్ల శంకర్, శివ కుమార్ యాదవ్ కార్తీక్ యాదవ్, ఆదర్శ యాదవ్, సంతోష్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్, శివ శంకర్, గణేష్, శివుడు, శోభన్, అనిల్, ప్రవీణ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు వరి పంటపై దిగుబడుల పై అవగాహన కార్యక్రమం.!

సాక్ష్యం న్యూస్, శివంపేట.

కృషి విజ్ఞాన కేంద్రం మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన శివంపేటలోని రైతు వేదికలో జీవామృతం,పంచగవ్య,స్టికీ ట్రాప్స్ మరియు వరి పంటలో



ప్రధానమైన వ్యాధులు,వాటి లక్షణాలు మరియు వాటి నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పంచగవ్య మరియు జీవామృతం వలన కలిగే లాభాల ద్వారా సేంద్రీయ వ్యవసాయ విధానం పెంపొందించి భూసారాన్ని పెంచుతుంది.సూక్ష్మ జీవుల కార్యాచరణను పెంచి రసాయన ఎరువుల యొక్క వాడకాన్ని తగ్గిస్తుంది.పంట దిగుబడిని రెట్టింపు చేస్తూ పెట్టుబడిని తగ్గిస్తుంది.స్టికీ ట్రాప్స్ (అంటుకునే ఉచ్చులు)పురుగుని ఆకర్షించి వాటిని అందులోని జిగురుకి అంటుకొని చనిపోయేలా చేస్తాయి.ఈ ఉచ్చులు వాడటం వలన పర్యావరణానికి ఎటువంటి హాని కలగదు. అని గ్రామ రైతులకు మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు వి.అశ్విని, కె.ఐశ్వర్య, సి. అనూష,టి.ఐశ్వర్య,ఎం. అపర్ణ,ఇ.శ్రావణిలు రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏఓ లావణ్య, మరియు రైతులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

## నర్సంపేట - కొత్తగూడకు నిలిచిపోయిన రాకపోకలు

ఖానాపురం ఆగష్టు16( సాక్ష్యం న్యూస్ ) :
ఖానాపురం మండలంలో కురుస్తున్న భారీవర్షాలకు పలు రహదారులలో ఉన్న వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి.



దీంతో నర్సంపేట - కొత్తగూడకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈసందర్భంగా లోలేవల్ కాజ్ వెలను ఖానాపురం తహశీల్దార్ నంగునూరి రమేష్ , దుగ్గొండి సీఐ సాయి రమణ ,ఖానాపురం ఎస్ ఐ సిహెచ్ రఘుపతి లు పరశీలించారు. ఈసందర్మంగా అధికారులు మాట్లాడుతూ పాఖాల వాగు ఖానాపురం మండలం అశోక్ నగర్–కొత్తగూడెం రహదారి లోలెవెల్ క్యాజ్ వే వద్ద పాకాల వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని ప్రయాణికులు,రైతులు వాగును దాటే ప్రయత్నం చేయవద్దని తెలిపారు. నర్సంపేట - కొత్తగూడ రహదారిలోని ఆశోక్ నగర్ శివారులో పాఖాల వాగు పోంగి పొర్లుతుండడంతో రాకపోకలు నిలిపివేసినట్లు తెలిపారు. అశోక్ నగర్ కాజ్ వే వద్ధ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చేపల వేటకు ఎవరు వెళ్లవద్దని,చేపల వేట మీ కుటుంబానికి శాపంగా మారవద్దు అని అన్నారు. వాగులు దాటడానికి ఎవరు ప్రయత్నించవద్దని హెచ్చరించారు.

## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకటనారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు

ఖానాపురం ఆగష్టు16 (సాక్ష్యం న్యూస్ ) :
నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ జన్మదిన సందర్భంగా



ఖానాపురం మండలం పాఖాలసరస్సు వద్ద నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి వెంకటనారయణగౌడ్ కు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి ,మునిగాల వెంకటరెడ్డి , డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి, గోనె యువరాజు , మాజీఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ,మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహలక్ష్మి వెంకటనర్సయ్య , సోసైటి పర్సన్ ఇంఛార్జ్ రామస్వామి నాయక్ , బిఆర్ ఎస్ మండల నాయకులు ఉపేందర్ రెడ్డి , తక్కళ్ళపెల్లి బాబురావు, బందారపు శ్రీనివాస్ గౌడ్ , ఎస్ కె మౌళన ,నాగార్జున రెడ్డి , మచ్చిక అశోక్ గౌడ్ ,మస్తాన్ ,వల్లె శ్రీనివాస్ , మాజీ ఎంపిటీసి బోడ పూలు–భారతి , మర్రి రామస్వామి తదితరులు పాల్గోన్నారు.

## బిజెపి పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శిగాఅశోక్ సాదుల

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శిగా అశోక్ సాదుల ను నియమించడం జరిగింది. అశోక్



సాదుల కు నియామక పత్రం అందిస్తూ ఘనంగా సన్మానించారు. అనంతరం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ అశోక్ సాదుల గతంలో పార్టీలో క్రియాశీలకంగా పని చేశారని, ఇప్పుడు పార్టీ వారిని గుర్తించి పదవి బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని తెలియజేశారు. అనంతరం భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ పదవి బాధ్యతలు అప్పగించిన భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కు మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో సమస్యలపై తనదైన శైలిలో అధికార పార్టీతో పోరాడి ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తానని అశోక్ సాదుల అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాపగారి పెద్ద రమేష్ గౌడ్, చిన్న రమేష్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల భిక్షపతి ,బుచ్చేష్ యాదవ్ , కాజీపేట రాజేందర్, సత్యనారాయణ, నాగరాజు, నారాయణ రెడ్డి, బాల్ రాజ్, అరవింద్, రాములు నాయక్, మహేందర్ గౌడ్, అనిల్, మల్లిక, నర్సారెడ్డి, విట్టల్ నాయక్, బాల మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, దాసు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాల పుణ్యఫలమే నేడు “పాఖాల మత్తడి “

### మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి

### పాఖాల మత్తడి వద్ధ పెద్ధి ప్రత్యేక పూజలు

ఖానాపురం ఆగష్టు16 (సాక్ష్యం న్యూస్ ) :
బిఆర్ ఎస్ నేత సీఎం కెసీఆర్ పాలనలో గోదావరి జలాలు పాఖాల సరస్సుకు రప్పించడం అట్టి గోదావరి జలాల పుణ్యఫలమే నేడు అనతి కాలంలో నే పాఖాల మత్తడి పోస్తుందని బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి అన్నారు.పాఖాల సరస్సు పూర్తి స్థాయి నిండుకుని ఫీటు ఎత్తుతో మత్తడి పోస్తుంది. ఈనేపథ్యంలో శనివారం పాఖాల మత్తడివద్ద నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ధి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో సీఎం కేసీఆర్ పాలనలో నేను శాసన సభ్యులుగా ఉన్నప్పుడు గోదావరి పవిత్ర జలాలను పాఖాల సరస్సులోకి మళ్ళించే పాఖాల - రామప్ప లింక్ డ్ ప్రాజెక్టును రంగాయి చెర్వు ప్రాజెక్టును మంత్రి హారీష్ రావుతో కలిసి అనాడు రూపకల్పన చేసి ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగిందన్నారు. వర్షపు చుక్కరాలక ముందే ఖరీఫ్ కాలం రాకముందే గత ఎండకాలంలో గోదావరి జలాలతో 18.1/2ఫీట్ల నీరు పాఖాలలో నిల్వ ఉంది.అతి తక్కువ కాలంలో కురిసిన వర్షానికి మత్తడి పడడం గోదావరి జలాల పుణ్యఫలమేనని అన్నారు. గోదావరి జలాల ప్రాజెక్టును అప్పట్లో విమర్శించిన కాంగ్రెస్ నాయకులు,నియోజకవర్గంలో అధికారం చెలాయిస్తున్న నాయకులు నిండిన చెరువుకు పూజలు చేయడం శుభసూచికమేనన్నారు. ఎండినటువంటి ఎస్ ఆర్ ఎస్ పి కాలువలకు నీళ్ళు ఎందుకు రావడం లేదో అధికార పార్టీ నియోజకవర్గ నాయకులు చెప్పాలన్నారు. ఎస్ ఆర్ ఎస్ పి డీబీయం–38 ,డీబీయం–40, 48ద్వారా చెన్నారావుపేట ,నెక్కొండ,నర్సంపేటరూరల్ , నల్లబెల్లి ,దుగ్గొండి మండలాలకు సంపూర్ణంగా నీరు ఇస్తే 257 చెరువులకు అలుగులు



పడే అవకాశం ఉండేదని తెలిపారు. అలాంటిది అట్టి మూడు డీబియంల ద్వారా నేడు చుక్క నీరు రాకపోవడానికి కారణమేమిటో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు తప్పించుకొని తిరుగుతున్నారని విమర్శించారు. అనాడు సాహాసోపేత నిర్ణయంతో పాఖాల రైతాంగం 70ఏళ్ళ కళను బిఆర్ ఎస్ ప్రభుత్వం నా ఎమ్మెల్యే పదవీ కాలంలో నెరవెర్చడం గర్వకారణంగా ఉందన్నారు. మార్పు అంటూ ప్రజలను నట్టేట్ట ముంచిన కాంగ్రెస్ పాలనలో లాఅండ్ అర్డర్ పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయి.ప్రజా సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. నియోజకవర్గంలో వివిధ శాఖల కు చెందిన అభివృద్ధి నిధులు దాదాపు రూ500కోట్లు పైగా బిఆర్ ఎస్ పాలనలో నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందన్నారు. అట్టి నిధులు వృధా చేయకుండా పనులను చేపట్టాలన్నారు. అధికార పార్టీ నియోజకవర్గ నాయకులు రూపాయి తెప్పించలేకున్నా, మేము తెప్పించిన రూ500కోట్లను అభివృద్ధి పనులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి ,మునిగాల వెంకటరెడ్డి ,నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారయణగౌడ్ ,డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి, గోనె యువరాజు , మాజీఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ,మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహలక్ష్మి వెంకటనర్సయ్య , సోసైటి పర్సన్ ఇంఛార్జ్ రామస్వామి నాయక్ , బిఆర్ ఎస్ మండల నాయకులు ఉపేందర్ రెడ్డి , తక్కళ్ళపెల్లి బాబురావు, బందారపు శ్రీనివాస్ గౌడ్ , ఎస్ కె మౌళన ,నాగార్జున రెడ్డి , మచ్చిక అశోక్ గౌడ్ ,మస్తాన్ ,వల్లె శ్రీనివాస్ , తదితరులు పాల్గోన్నారు.

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరదలు పెరగడంతో జిల్లా అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గూడూరు మండల కేంద్రం పాకాల వాగు వరద పరిస్థితిని పరిశీలించిన జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్):





జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,గూడూరు మండల కేంద్రంలోని పాకాల వాగు వరద పరిస్థితిని పరిశీలించారు, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగు వరద పెరగడంతో ప్రజల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గూడూరు – నెక్కొండరహదారి మధ్యలో రాకపోకలను నిలిపివేయడం జరిగింది. పోలీస్ సిబ్బంది భారీ కేడ్లు వేసి అటువైపుగా ఎవరిని వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు,
అధికారులు కార్యస్థానంలోనే ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుని సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు, జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని ఎలాంటి విపత్తులను ఆయన ఎదుర్కోవడానికి వారి సేవలు వినియోగించుకోవాలన్నారు, వరద ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి కావలసిన జాగ్రత్తలు స్థానిక యంత్రాంగం తీసుకోవాలని లైఫ్ జాకెట్లు ఇతర సదుపాయాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి వెంట వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందికి సమాచారం అందజేసి పరిష్కారం చేయాలన్నారు, వాతావరణ శాఖ సూచనల ప్రకారం జిల్లాలో రెడ్ అలర్ట్ ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట స్థానిక తహసిల్దార్ ఎన్.నాగభవాని, ఎంపీడీవో సత్యనారాయణ, ఇరిగేషన్ డి ఈ, రెవెన్యూ పోలీస్ సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## యువతకు వల వేసిన బీహార్ సిఎం

### కోటి ఉద్యోగాల ఆశ చూపెడుతూ ప్రకటన

### మరోమారు అధికారమే లక్ష్యంగా కొత్త ఎత్తుగడ

పాట్నా,ఆగస్ట్16):
బీహార్లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి కూడా తానే ముఖ్యమంత్రి అవ్వాలని, తమ పార్టీనే మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు– చేయాలని నితీష్‌కుమార్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే కొన్ని కీలక హామీను ఆయన ప్రకటించారు. తాజాగా ఆయన శనివారం బీహార్‌లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, యువత భవిష్యత్తు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని నిర్ణయించినట్లు– నితీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆయన 2020లో ఇచ్చిన ఏడు హామీల్లో.. యువతకు ఉపాధి కల్పించడం కూడా ఉంది. గతంలో 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు అందిస్తామని ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని నితీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'మేము మరోసారి



అధికారంలోకి వస్తే.. కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించాలని లక్ష్యంగా పెట్టు–కున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు–కు, స్వయం ఉపాధి పొందేవారికి ప్రభుత్వం వివిధ సౌకర్యాలను అందించడం ద్వారా ప్రోత్సహిస్తుంది. అలాగే కొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందివ్వడం జరుగుతుంది. ప్రత్యేకించి పరిశ్రమలను ప్రోత్సహించడానికి వాటికందించే మూలధన సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ, జిఎస్‌టి కోసం అందించే ప్రోత్సాహక మొత్తాన్ని రెట్టింపు చేస్తాం. పరిశ్రమల స్థాపనకు అన్ని జిల్లాల్లో భూమిని అందిస్తాం. అలాగే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు భూమిని ఉచితంగా అందిస్తాం అని నితీష్ కుమార్ తెలిపారు. బీహార్ యువత ఎంతో నైపుణ్యం కలిగినవారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం.. వారి భవిష్యత్తు భద్రత కోసం చర్యలు తీసుకోవడం అవసరం అని నితీష్ కుమార్ పేర్కొన్నారు.

## హ్యూమన్ రైట్స్ సభ్యులు నీతి, నిజాయితీ, విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### సుప్రీంకోర్టు పూర్వపు జడ్జి, అడ్వకేట్ మల్యాద్రి నేరెళ్ల

హైదరాబాద్, ఆగస్టు 16, ( సాక్ష్యం న్యూస్ ) :
హ్యూమన్ రైట్స్ సభ్యులు నీతి, నిజాయితీ, విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు పూర్వపు జడ్జి, అడ్వకేట్ మల్యాద్రి నేరెళ్ల అన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్‌లోని శ్రీ సాయి బ్యూటి సెంటర్‌లో శనివారం ఐడి కార్డులు,



సర్టిఫికెట్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు పూర్వపు జడ్జి, అడ్వకేట్ మల్యాద్రి నేరెళ్ల హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ కమిషన్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ నీలా శ్రీధర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు కటకం శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి కల్వ వీరేందర్, ఉపాధ్యక్షురాలు సరాఫ్ తులసి గుప్తా, కోశాధికారి సరాఫ్ రజనీష్, శ్రీకాంత్ గుప్తా, అడ్వకేట్, సినీ నటుడు నరసింహారావు, మద్దూరు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాల్యాద్రి నేరెళ్ల మాట్లాడుతూ... హ్యూమన్ రైట్స్ సంస్థ మంచి మంచి కార్యక్రమాలు చేయాలని, నీతి, నిజాయితీ, విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నవ్వుతూ నవ్విస్తూ అందరిని ప్రేమపూర్వకంగా ఉంచేలా చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సరాఫ్ తులసి గుప్తాకు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఘనంగా సత్కరించారు.

## విద్యుత్ భద్రత, పొలం బాట

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్)
మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత,పొలం బాట కార్యక్రమం “పెద్ద నాగారం” గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఈరోజు



ఓవర్ లోడ్ 15 కె వి ఏ ట్రాన్స్ఫార్మర్ నుండి 25 కెవిఎ నూతన ట్రాన్స్ఫార్మర్ మొదలు పెట్టడం జరిగింది ఇందులో భాగంగా నరసింహులపేట ఏ ఈ పాండు మాట్లాడుతూ గ్రామస్తులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క ఇంటి పరిసరాలలో బట్టలు ఆరవేయడానికి జిఐ వైరు వాడరాదు అలాగే పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు, కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరు మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని, విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని పెద్ద నాగారం విద్యుత్ వినియోగదారులను కోరారు ఇట్టి కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ హరీష్, లైన్మెన్ లింగయ్య ఏ.ఎల్.ఎం అశోక్, ప్రశాంత్, రఫీ, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్ )
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి



గుండెపూడి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ బస్టాండ్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.“ఈ సృష్టికి ఆధారమైన దేవదేవుడు మనిషి రూపంలో భూలోకానికి అవతరించి, భగవద్గీత రూపంలో మానవాళికి జ్ఞానాన్ని అందించాడనే స్మృతిగా ప్రతి సంవత్సరం జన్మాష్టమిని జరుపుకుంటాం” అని కుమారస్వామి వివరించారు.ఆగస్టు 16 నుండి 20 వరకు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హెూమాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఉట్టి కొట్టు వేడుకలు, స్వామి ఊరేగింపు వంటి విశిష్ట కార్యక్రమాలు గ్రామమంతా భక్తి శోభను నింపనున్నాయి.ఈ వేడుకల్లో కేవలం ఆధ్యాత్మికత మాత్రమే కాదు,ఎంతో జ్ఞానార్థకమైన సందేశాలు కూడా ఉన్నాయని, వాటిని ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. గ్రామస్థులు, పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడి దివ్య లీలలను స్మరించాలంటూ పిలుపునిచ్చారు.

## రజనీకాంత్ స్టైలే వేరు

**నేటి తరంలోనూ రజనీకి అభిమానులు**
**అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్**

అమరావతి,ఆగస్ట్16(సాక్ష్యం): అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏపీ డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు చెప్పారు. నటుడిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షించారు. వెండితెరపై 'సూపర్ స్టార్ రజని' అని -టైటిల్ కనిపించగానే థియేటర్లు ఏ విధంగా మార్మోగుతాయో పలుమార్లు చెన్నైలో చూశా. తరాలు మారుతున్నా సినీ ప్రియుల్లో ఆ ఆనందోత్సాహాల వన్నె తగ్గలేదు. ఆ స్థాయి అభిమానులను దక్కించుకున్న కథానాయకుడు రజనీకాంత్. నటుడిగా అయిదు దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. సినీ జీవితంలో స్వర్ణోత్సవం చేసుకుంటున్న సూపర్ స్టార్ రజనీకాంత్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. ప్రతినాయక పాత్ర పోషించినా, కథానాయకుడిగా మెప్పించినా తనదైన స్టైల్‌ను చూపించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు.ఆయన నడకలో, సంభాషణలు పలకడంలో, హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారు. రజనీకాంత్‌స్టైల్‌కి నవతరం ప్రేక్షకుల్లోనూ అభిమానులున్నారు. నటు-డిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

### ఇదేనా జగన్ మార్క్ దేశభక్తి: సోమిరెడ్డి

అమరావతి,ఆగస్టు16(సాక్ష్యం): మాజీ సిఎంగా జగన్ పంద్రాగస్ట్ రోజు జాతీయ జెండా ఎగరేయకపోవడం దారుణమని, ఆయన మూర్ఖత్వానికి నిదర్శనమని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గన్‌రెడ్డీ.. ఎందుకంత అహంకారమని తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఈమేరకు ఆయన సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. లక్షల మంది ప్రాణాలర్పించి స్వాతంత్ర్యం సాధించిన రోజు గుర్తు లేదా? అని నిలదీశారు. జగన్.. మీరు ఒక పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం విషయమైనా గుర్తుందా? పులివెందుల ఫలితంతో అసహనంగా ఉంటే మాత్రం జాతీయ పండగ మరిచిపోతారా? మీ రాజకీయ జీవితంలో ఇదో బ్లాక్ మార్క్ అని సోమిరెడ్డి మండిపడ్డారు.

### మరోమారు పోలవరం కాఫర్ డ్యామ్‌కు దెబ్బ

పోలవరం,ఆగస్టు16(సాక్ష్యం): గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పోలవరం ప్రాజెక్ట్‌కు వరదనీరు పోటెత్తింది. దీంతో ఎగువ కాఫర్ డ్యాంలో కొంత భాగం పాడైనట్టు- తెలుస్తోంది. 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతున కాఫర్ డ్యాంకు డ్యామేజ్ వాటిల్లినట్టు- చెబుతున్నారు. ఇప్పటికే 2022 ఆగస్ట్ భారీ వరదలకు ఎగువ కాఫర్ డ్యాం సీపేజ్ కొంతమేర దెబ్బతింది. దిగువన బట్రస్ డ్యాం నిర్మాణం, ఎగువన ఎత్తు, వెడల్పు పెంచిన చోటే ఇప్పుడు కొంతమేర నిర్మాణం దెబ్బతిన్నట్టు- సమాచారం. అయితే, దీనివల్ల పెద్దగా నష్టం లేదని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో మరమ్మతులు కూడా పూర్తి చేసినట్టు- అధికారులు వెల్లడించారు. కాపర్ డ్యాం నుంచి సీపేజ్ కొనసాగుతుండడంతో.. ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేస్తూ డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్టు- తెలుస్తోంది.

### సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరనీయం

**జయంతి సందర్భంగా కలెక్టర్ నివాళి**

విజయవాడ,ఆగస్ట్16(సాక్ష్యం): దేశ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించేందుకు అవిరళ కృషిచేసిన గొప్ప వ్యక్తుల్లో డా. సర్దార్ గౌతు లచ్చన్న ఒకరని.. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి కలెక్టర్ లక్ష్మీశ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంతో పాటు- వివిధ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సర్దార్ గౌతు లచ్చన్న పాటు-పడ్డారని.. ఆయన పాటించిన విలువలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందడుగు వేయాలని సూచించారు. మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఇలాంటి గొప్ప కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

### ఫోటో గ్రఫీ పోటీల్లో సందేశాత్మకచిత్రాలు

**పలవురు ఫోటో గ్రాఫర్ల చిత్రలను అభినందించిన కలెక్టర్**

విజయవాడ,ఆగస్ట్16(సాక్ష్యం):
ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు పంపిన ఛాయాచిత్రాలు ప్రతిఒక్కరిలో ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయని.. ప్రతి ఛాయాచిత్రం కళాత్మక సందేశాన్ని అందిస్తున్నాయని.. పోటీల్లో గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన విజేతల వివరాలను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్‌లో ఆయన ఛాంబర్ నందు విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లలో నైపుణ్యాన్ని మరింత పెంచడంతో పాటు- వారిని ప్రోత్సహించేందుకు ఫొటోగ్రఫీ పోటీ-లను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు- పర్యాటక, సాంస్కృతిక రంగాలతో పాటు- ఉత్తమ ప్రెస్ ఫొటోలతో మూడు విభాగాల్లో పోటీ-లు నిర్వహించడం జరిగిందన్నారు. పోటీ-ల్లో మొత్తం 186 ఫొటో ఎంట్రీ-లు రాగా వీటిని ఆరుగురు సభ్యులతో కూడిన న్యాయనిర్ణేతల బృందం ఎంట్రీ-లను పరిశీలించి విజేతలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మొదటి విభాగమైన పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర, యోగాంధ్ర అంశంలో జీఎన్ రావు (ది హిందూ), సీహెచ్‌వీ మస్తాన్ (ది హాన్స్ ఇండియా), కేవీఎస్ గిరి (ది హిందూ) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించగా.. సి.మల్లికార్జున్ (ఈనాడు), పి.రాజేష్ (ఆంధ్రజ్యోతి), ఎం.ప్రశాంత్ (ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్), సీహెచ్ నారాయణరావు (దక్కన్ క్రానికల్), పి.ప్రసాద్ (ఎస్‌డీఎంఎస్‌డీ), ఎస్ఎస్ విజయబాబు (-టైమ్స్ ఆఫ్ ఇండియా) ప్రోత్సాహక బహుమతులు సాధించారని వివరించారు.

### బలహీనపడ్డ అల్పపీడనం

విశాఖపట్నం,ఆగస్ట్16(సాక్ష్యం):
అల్పపీడనం బలహీనపడడంతో ఆంధ్రాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ఒడిశా-ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య అల్పపీడనం బలహీనపడిందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. విశాఖ మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. ఉత్తరాంధ్రలోని అన్ని పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్టు- చెప్పారు.

## స్త్రీశక్తి పథకంతో మహిళలకు భరోసా

**ఆనాడు ఎన్టీఆర్..నేడు బాబు కృషి అభినందనీయం**
**మాజీమంత్రి పీతల సుజాత వెల్లడి**

అమరావతి,ఆగస్టు16(సాక్ష్యం):
ఆడబిడ్డలను వృద్ధిలోకి తీసుకురావాలన్న సిద్ధాంతమే తెలుగుదేశం పార్టీ విధానమని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఛైర్ పర్సన్, మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ మహిళల హక్కుల కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా అనే విత్తనం వేసి.. నేడు కోటి మంది మహిళలు వాళ్ల కుటుంబాలకు ఆసరగా నిలిచేలా చేశారని ఆమె కొనియాడారు.మహిళలకు అవకాశాలు కల్పిస్తే ఏదైనా చేస్తారని, అద్భుతాలు సృష్టిస్తారని పీతల సుజాత ధీమా వ్యక్తం చేశారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు రాష్ట్ర మహిళల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మహిళలకు ఇచ్చిన కానుక స్త్రీ శక్తి పథకమని పేర్కొన్నారు. రాఖీ పండుగలా ఈ స్త్రీ శక్తి పథకాన్ని కూడా మహిళలంతా చిరస్థాయిగా గుర్తుపెట్టు-కుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెడితే వైసీపీ పేటీ-ఎం బ్యాచ్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకంపై విమర్శలు చేయడం వైసీపీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమని విమర్శించారు. వైఎస్ భారతి కూడా



జీరో ఛార్జీతో పులివెందుల నుంచి అమరావతికి రావొచ్చని సుజాత చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే చంద్రబాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పి.. ఒక్కరికే పరిమితం చేశారని ఆరోపించారు. అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణం, రహదారుల విస్తరణ వంటి అనేక కార్యక్రమాలను వేల కోట్లతో చేపడుతున్నట్లు- పేర్కొన్నారు. రాబోయే నాలుగేళ్లలో మరిన్ని పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తామని సుజాత స్పష్టం చేశారు

## పోరాట యోధులను విస్మరించిన మోడీ

**స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదు**
**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**

విజయవాడ,ఆగస్ట్16(సాక్ష్యం):
స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలర్పించిన




ఆజాద్ చంద్రశేఖర్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు పేర్లు ప్రధాన ప్రస్తావించకపోవడం శోచనీయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో కాంగ్రెస్, సీపీఐదీ తిరుగులేని పాత్ర.. ఆర్ఎస్ఎస్ కు స్వాతంత్ర్య సంగ్రామంతో ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఆర్ఎస్ఎస్ ను ప్రధాన మంత్రి మోడీ ప్రశంసించడం సీపీఐ ఖండిస్తోంది.. దేశంలో పేదరికం తగ్గిందని ప్రధాని ప్రస్తావించారు.. అయితే, 50 కోట్ల మంది వరకు బియ్యం, గోధుమలు, ఉచిత రేషన్ కార్డుల ద్వారా ఎందుకు పంపిణీ చేస్తున్నారు అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47.72 అడుగుల మేర కేంద్ర ప్రభుత్వం నిర్మించాలి అని డిమాండ్ చేశారు. 196 టీ-ఎంసీల నీరు నిల్వ చేయాలి.. పోలవరం నిర్వాసితులకు పరిహారం పంపిణీ, ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి అని సీపీఐ రామకృష్ణ కోరారు. ఇక, పోలవరం- బనకచర్ల ప్రాజెక్టులో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం చేసుకుంటే సీపీఐ చూస్తూ ఊరుకోదు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తేల్చి చెప్పారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ఒక అంబక్ ప్రాజెక్ట్.. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించడం సీపీఐ స్వాగతిస్తోంది.. ఆర్టీసీలో 3 వేల బస్సులు కొనుగోలు చేసి మహిళలకు ఉచిత ప్రయాణం సాఫీగా సాగేలా చేయాలి అని కోరారు. రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ప్రభుత్వ రంగ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి.. అలాగే, ప్రభుత్వ ఆధ్వర్యంలోని కళాశాలలో నాణ్యమైన విద్య బోధించేలా చర్యలు తీసుకోవాలి సీపీఐ రామకృష్ణ డిమాండ్ చేశారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

**విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడి**

అమరావతి,ఆగస్టు16(సాక్ష్యం):
వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరోక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. భారత వాతావరణ శాఖ సూచన మేరకు దక్షిణ ఛత్తీస్‌గఢ్ దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోందని చెప్పింది. వీటి ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు- కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. ఇక రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

అలాగే వీటితో పాటు- ఈదురు గాలులు వీచే అవకాశం ఉందంది. ఈ నేపథ్యంలో మంగళవారం వరకు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని మత్స్యకారులకు సూచించింది. అలాగే ఈదురు గాలులతోపాటు- భారీ వర్షాల నేపథ్యంలో చెట్ల కింద, శిథిలావస్థలోనున్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండ వద్దని ప్రజలకు రాష్ట్ర విపత్తుల సంస్థ హెచ్చరించింది. అదే విధంగా లోతట్టు- ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఇక అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం,



పార్వతీపురం మన్యం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. సోమవారం అంటే ఆగస్టు 16.. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

### రజనీకి చంద్రబాబు, మోడీల అభినందనలు

**కృతజ్ఞతలు తెలిపిన తలైవా రజనీ కాంత్**

చెన్నై,ఆగస్ట16(సాక్ష్యం): ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ధన్యవాదాలు తెలిపారు. తలైవా ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రెండు రోజుల నుంచి సోషల్



మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కూడా ఆయనకు అభినందనలు తెలిపారు. చంద్రబాబు పోస్ట్‌ను షేర్ చేసిన రజనీ.. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.మీ మాటలు నా హృదయాన్ని తాకాయి. మీ అభినందనలు నాకు ఆనందాన్నిచ్చాయి. మీ సందేశం నా మనసుకు హత్తుకుంది. ఈ శుభాకాంక్షలు నాలో స్ఫూర్తి నింపాయి. మీ లాంటి వ్యక్తుల ప్రేమ, స్నేహంతో నేను సినిమా పరిశ్రమలో ఉత్తమంగా రాణించడానికి కృషిచేస్తాను అంటూ చంద్రబాబుకు రజనీకాంత్ థాంక్స్ చెప్పారు. ఆగస్టు 15 నాటికి సూపర్ స్టార్ ఇండస్ట్రీలో ప్రవేశించి 50 ఏళ్లు పూర్తయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న ఫొటోను పంచుకొని ఏపీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు. రజనీకాంత్ తన సినిమాలతో ప్రేక్షకులను అలరించడమే కాకుండా సందేశాలు కూడా ఇస్తారని కొనియాడారు. సామాజిక సమస్యలపై కూడా పలు చిత్రాలు తీశారని.. అవి ఎంతోమందిని కదిలించాయని తెలిపారు. ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ కూడా రజనీకాంత్‌కు విషెస్ చెప్పారు. ఆయన పోషించిన వైవిధ్యమైన పాత్రలు ప్రేక్షకులపై ఎంతో ప్రభావం చూపాయన్నారు. ఇలాగే మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. మోదీకి సైతం రజనీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. తానెంతగానో గౌరవించే నాయకుడి నుంచి అభినందనలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ పోస్టు పెట్టారు.

### ఉచిత బస్స్ టికెట్‌తో సెల్ఫీ పంపండి: లోకేశ్

అమరావతి,ఆగస్ట్16(సాక్ష్యం): రాష్ట్రంలో మహిళా సాధికారత ఎలా ఉందో ప్రపంచానికి చాటుదామని విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి ట్యాగ్ చేయాలని



మహిళలను కోరారు. సురక్షితంగా.. గౌరవంతో కూడిన ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మహిళకు కల్పిస్తోందని వెల్లడించారు. మహిళలకు కల్పిస్తున్న ప్రతి ఉచిత బస్సు టికెట్ ఆశ, స్వేచ్ఛ, గౌరవంతో కూడినదని వ్యాఖ్యానించారు. ఇది స్వాతంత్ర్యం, సమానత్వంతో కల్పించిన అవకాశం అని తెలిపారు. ఆంధప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రయాణ పథకంతో మహిళలకు సాధికారత కల్పించడం గర్వంగా ఉందని మంత్రి లోకేశ్ అన్నారు.

### కేసు పేరుతో మహిళకు వేధింపులు

**ఎస్ రాజశేఖర్‌ను సస్పెండ్ చేసిన ఎస్పీ**

ధర్మవరం,ఆగస్టు16(సాక్ష్యం): ప్రజలకు రక్షణ ఇవ్వాల్సిన బాధ్యతాయుత పదవిలో ఉన్నాడు. అలాంటి వ్యక్తి బుద్ధి గడ్డి తింది. ఓ మహిళను లైంగిక వేధింపులకు గురి చేయడంతో ఉన్న పోలీస్ ఉద్యోగం కాస్తా ఊడింది. ఈ ఘటన శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లా అడవి బ్రాహ్మణ పల్లి తండాకు చెందిన గిరిజన మహిళ వ్యక్తిగత కారణాలతో భర్తతో విడాకులు తీసుకుంది. విడాకుల సందర్భంగా తనకు తగిన న్యాయం జరగలేదని పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కింది. ఈ క్రమంలో కానీపట్నం ఎస్ఐ రాజశేఖర్‌కు తన గోడు వెల్లబోసుకుంది. ఐతే అతను సానుకూలంగా స్పందించకపోగా.. ఆమెపై కన్నేశాడు. ఈ క్రమంలోనే ఫోన్ నంబర్ తీసుకున్నాడు. కేసు వంకతో ఆమెకు నిత్యం ఫోన్ చేసేవాడు రాజశేఖర్. అందులో అసభ్యంగా మాట్లాడేవాడు. లైంగికంగా లొంగదీసుకునేందుకు ప్రయత్నించాడు. ఏకంగా పలుమార్లు వీడియో కాల్ కూడా చేశాడు. ప్రయివేట్ పార్ట్స్ చూపిస్తూ అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ క్రమంలో అసలే వ్యక్తిగత సమస్యలతో ఇబ్బంది పడుతున్న మహిళకు మరింత నరకం కనిపించింది. దీంతో పోలీస్ ఉన్నతాధికారులకు విషయం తెలిపింది. ఎస్సై రాజశేఖర్ అసభ్య వీడియో కాల్ రికార్డ్స్ కూడా వారి ముందు ఉంచింది. ఈ విషయంపై స్పందించిన జిల్లా ఎస్పీ వీ.రత్న ఎస్ఐ రాజశేఖర్‌ను వెంటనే వీఆర్‌కు తరలిస్తూ ఆదేశాలు జారీ చేశారు. శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. విచారణలో ఎస్ఐ రాజశేఖర్ అసభ్య వ్యవహారం నిజమని నిగ్గుతేలింది. ఫలితంగా ఆయన ఉద్యోగం ఊడింది. అంతే కాదు భార్యతో గొడవ పడి.. కానీపట్నంలోనే ఓ అద్దెభవనంలో బస చేస్తూ ఈవ్ టీజరయ్యాడని ప్రచారం జరుగుతోంది. ఎస్పీ రత్న.. సకాలంలో స్పందించి ఓ మహిళకు జరిగిన అన్యాయంపై పోలీసులను కూడా వదిలిపెట్టనందుకు శ్రీసత్యసాయి జిల్లా ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## బస్సు ప్రయాణంలోనూ మోసమా?.. ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్మేది

**వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి**

విశాఖపట్నం,ఆగస్టు16(సాక్ష్యం):
ఉచిత బస్సు పేరుతో మహిళా ఆశలను బస్ టైర్ల కింద తొక్కేశారంటూ వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మండిపడ్డారు. శనివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహిళను మోసం చేశారంటూ చంద్రబాబు సర్కార్‌ని నిలదీశారు. దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లోకేష్ మహిళను మోసం చేశారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 16రకాల బస్సులు ఉంటే కేవలం ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చారు. ఎన్నికలు ముందు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సుల్లో ప్రయాణం చేయొచ్చంటూ హామీ ఇచ్చారు. శ్రావణ శుక్రవారం రోజున మహిళలను చీటింగ్ చేశారు. మహిళలను మోసం చేయడం సూపర్ హిట్ నా..?. చీఫ్ మినిస్టర్ అంటే చంద్రబాబు చీటింగ్ మాస్టర్‌గా మారారు. కూటమి ప్రభుత్వం అంటే కోతల ప్రభుత్వంగా మారిందని వరుదు కళ్యాణి దుయ్యబట్టారు. 16పదహారు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహిళలకు అనుమతి ఇవ్వాలి. పది 15 బస్సులు మారితే గానీ తిరుపతి వెళ్లడం సాధ్యం కాదు. లగేజీతో మహిళలు 15 బస్సులు మారి తిరుపతి వెళ్లగలరా..?. తిరుపతి శ్రీకాళహస్తి కాణిపాకం అన్నవరం,




విజయవాడ నో ఫ్రీ బస్.. రెండున్నర కోట్ల మంది మహిళను మోసం చేశారు. చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానాల ఖర్చు తగ్గించుకుంటే మహిళలు అందరూ అన్ని బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయొచ్చని అంటూ వరుదు కళ్యాణి కళ్యాణి వ్యాఖ్యానించారు. లోకేష్ మీ మేనత్తలు ఏనాడైనా మీ నాన్నకు రాఖీలు కట్టారా?. మీ ఇంటి శుభకార్యాల్లో మీ మేనత్తలను మీ నాన్నా పిలిసారా?. హెరిటేజ్‌లో ఎంత వాటా మీ నాన్న మీ మేనత్తలకు ఇచ్చారు?. మహిళా గౌరవం గురించి మాట్లాడే అర్హత లోకేష్‌కు ఉందా?. పవన్ కళ్యాణ్ తల్లిని పది కోట్లు-ఖర్చు చేసి లోకేష్ తిట్టించలేదా? అంటూ వరుదు కళ్యాణి ప్రశ్నించారు.

## చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పలు పాఠశాలలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- గోపిక, కృష్ణుడి వేషధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు
- పాఠశాలల్లో ఉట్టికొట్టే కార్యక్రమాలు
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు




**చౌటుప్పల్ ఆగస్టు 16 (సాక్ష్యం )** కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పలు ప్రైవేటు పాఠశాలలలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. ప్రతీ ఏటా కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహిస్తామని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చటగొలిపింది. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. మంచి వేషధారణలతో అలరించిన విద్యార్థులకు పాఠశాలల యజమాన్యం బహుమతులు అందజేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీటి బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే



**చౌటుప్పల్ ఆగస్టు 16 (సాక్ష్యం )** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 - 89 10వ తరగతి పూర్వ విద్యార్థులు బోరు వేయడం జరిగింది. అట్టి బోరుకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన సొంత ఖర్చులతో బోరు మోటర్ ఇప్పియడంతోపాటు, వారి చేతుల మీదగా నీటి బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠశాలల్లో నీటి కొరత ఉండకూడదనే ఉద్దేశంతో చౌటుప్పల్ మండల మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్, వారి మిత్రబృందం బోర్ వేసినందుకు వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, నాయకులు ఎండి హన్ను, మలిగే మల్లేశం, చింతల సాయిలు, గంగా రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీసత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో వస్త్రదానం



**కోదాడ ఆగస్టు 16( సాక్ష్యం)** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీసత్య సాయి సేవా సమితి ఫౌండర్ కోన లక్ష్మీ మోహనరావు యొక్క ఆధ్వర్యంలో నిరుపేద అయినటువంటి ఒక పేద వ్యక్తికి మోతుకూరి రాఘవాచారి, కాందూరరి వేణుగోపాల్ యొక్క చేతులు మీదుగా శనివారం వస్త్రదానం ఇవ్వడం జరిగింది సెప్టెంబర్ లో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని అందులో ప్రతి ఒక్క పేదవారు పాల్గొని ఉచిత వైద్యం, ఉచిత మెడిసిన్ పొందగలరని సూచించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆయుర్వేదిక్ మెడిసిన్ ని ఉచితంగా అందజేస్తారని దీన్ని అందరూ వినియోగించుకోవాలని ఆశిస్తుందని చెప్పారు.

## శ్రీ తన్వీ నటరాజ్ డ్యాన్స్ స్కూల్ నాట్య విద్యార్థుల భరతనాట్యం ప్రదర్శన



**కోదాడ ఆగస్టు 16( సాక్ష్యం )** శ్రీ తన్వీ నటరాజ్ డ్యాన్స్ స్కూల్ నిర్వాహకులు నాట్య గురువు తిరుపతి స్వామి శిష్య బృందం 11 మంది నాట్య విద్యార్థులు శనివారం అయ్యప్ప స్వామి దేవాలయం లో భరతనాట్యం అరంగేట్రం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో నాట్య విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి భరతనాట్యం లో చిన్నారులు ప్రదర్శించిన మూషిక వాహన. పుష్పాంజలి. అలరింపు. జతిస్వరం. తిల్లాన. కల్యాణ రామ సీత స్వయంవరం. శ్రీకర శుభకర లక్ష్మి నరసింహ. భావములో బాహ్యమందు గోవిందా. అయిగిరి నందిని. అదివో అల్లదివో. నాట్య గణపతి. శివతాండవం ప్రేక్షకుల మనస్సును ఎంతగానో ఆకట్టుకున్నాయి అరంగేట్రం చేసిన చిన్నారులు, తన్వీ. శ్రీ తీర్థ . ప్రణయ. రక్షిత. అన్షి. దార్శిక. ఉద్విత. మేఘన. హర్షిత. వాణి. శాన్వి. వీరితో పాటు సీనియర్ నాట్య విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు ఈ కార్యక్రమం లో తల్లి తండ్రులు, భక్తులు, ప్రేక్షకులు వారి ఆనందాన్ని తెలియజేశారు.

## బంటు రమేష్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

- క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి - బంటు రమేష్



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో షాభూ నగర్ కు చెందిన బంటు రమేష్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ను మిర్యాలగూడ పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించారు. కాగా కోళ్ల రవి టీం మొదటి బహుమతి 3800 రూపాయలు సీల్డ్ కైవసం చేసుకోగా రెండవ బహుమతి 2400 రూపాయలు సీల్డ్ రవితేజ టీం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బంటు రమేష్ గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికల్లోసానికి దోహదపడతాయని అన్నారు. ఇటువంటి క్రీడలు నా ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా గర్వంగా ఉందని అన్నారు.



ఈ కార్యక్రమంలో అశోక్ రాథోడ్ కోళ్ల రవి బంటు సతీష్ నాగరాజు కోళ్ల శేఖర్ బంటు శివ గిరి ప్రసాద్ నవీన్ కుమార్ కోళ్ల జనార్ధన్ తది తరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ యాదాద్రి జిల్లా ( సాక్షం..)** గొండలో దేవిశ్రీ గార్డులో జరిగిన పోగ్రామ్‌లో ఈ సందర్భంగా మాట్లాడుతూ వలిగొండలో దాదాపు 3000మందికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని. గత కేసీఆర్ ప్రభుత్వం 10ఎండ్లలో ఏ ఒక్కరికి ఒక్క రేషన్ కార్డు ఇయ్యలేదని అన్నారు. నాడు వైయస్.ఆర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దొడ్డు బియ్యంకి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రములో ప్రభుత్వ అధికారులు మండల్ నాయకులు యూత్ నాయకులు పాలుగోన్నారు

## ఘనంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**కోదాడ ఆగస్టు 16 (సాక్ష్యం)** బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలోని బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ బిల్డింగ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో బుల్లియన్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, వేముల రవి, శ్రీజ రమేష్ బుడిగం రాజేష్, ముత్తినేని సైదులు నలమాద సాయికుమార్, లింగయ్య, పి వెంకటేశ్వర్లు ధనమూర్తి బరపటి వెంకటేశ్వర్లు, మణిదీప్, కాశి, నాగయ్య పాల్గొన్నారు

## తప్పెట్ల వెంకటమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామంలో తప్పెట్ల వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ విషయంలో స్థానికులు శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు తన సొంత నిధి నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వి, శంకర్, ఆర్ ,సతీష్ గౌడ్, జి నర్సింలు, బి ,సాయికుమార్ గౌడ్, వై ,లక్ష్మణ్ యాదవ్. మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువులోకి నీళ్లు రావడానికి కాలువ తీయించిన తాజామాజీ సర్పంచ్ పి శ్రీనివాస్ గౌడ్



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పెద్ద చెరువు లోకివచ్చే కొత్త కుంట నుంచి కట్టు కాలువ నీళు వృధాగా వేరే వైపుకు వెళుతున్నాయని శివంపేట గ్రామస్తులు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే గ్రామస్తుల కోరిక మేరకు స్థానిక మాజీ సర్పంచ్ పాత్రల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జెసిబి తో కట్టు కాలువను తీయించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ రాజి పేటపద్మా వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, కొవ్వూరి వెంకటేష్, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు దొడ్లే అశోక్ ఎర్రబోయిన బలరాం, ముద్దగాళ్ల. రాజు, వెంకటేష్, సాయి, గొండ స్వామి నాగరాజు, శ్రీకాంత్ సాయి రేవంత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శివంపేటలో కృష్ణుడు గోపికలు వేషధారణలతో చిన్నారులు

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల పరిధిలో శ్రీకృష్ణ



జన్మాష్టమి సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపికలు వేషధారణలతో అలరించారు గోపికల వేషధారణలతో విద్యార్థులు వుట్టి లాగుతూ చిన్నికృష్ణులు ఉట్టి కొట్టి అలంపజేశారు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**సికింద్రాబాద్, ఆగస్టు 16 ( సాక్ష్యం)..** తార్నాక లోని ఆత్మీయ లో కృష్ణాష్టమి వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. పిల్లలందరూ చక్కగా కృష్ణుడి వేషము రాధిక వేషము వేసుకుని వచ్చారు. మహిళలందరూ సరదాగా పాటలు పాడుతూ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ లక్కరాజు నిర్మల నరసింహారావు ఆధ్వర్యంలో జరిగింది. తార్నాక స్ట్రీట్ నెంబర్ వన్ జరిగిన ఈ కార్యక్రమానికి అధి సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు




**సికింద్రాబాద్, ఆగస్టు 16 (సాక్ష్యం)** త్రిమక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, శతాధిక గ్రంథకర్త, ఇందూ జ్ఞాన ధర్మ ప్రదాత, సంచలనాత్మక రచయిత, త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్యమైన ఆశీస్సులతో ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక మల్లాపూర్ హైదరాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో న్యూ నరసింహ నగర్ కమ్యూనిటీ హాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి శ్రీ కృష్ణ మండపం వద్దకు వచ్చి కృష్ణాష్టమి వేడుకలు ప్రారంభి%శీ% చారు. వారి తో పాటు మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ ఫోర్త్ వార్డు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాసు, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత భక్తులు, కాలనీ ప్రెసిడెంట్, ప్రజలు ఇతర రాజకీయ నాయకులు పాల్గొన్నారు. నిర్వాహకులు, అతిథులకు త్రైత సిద్ధాంత గ్రంథములు అందించడమైనది.

## మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సీపీఎం టౌన్ కార్యదర్శి దొంతు సోమన్న



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 సాక్ష్యం న్యూస్** ుహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో బీరువాల జగదీష్ గల్లీలో ఉన్న రోడ్డు పూర్తిగా కూడా నీటిమయంతో ఉన్నది అని సిపిఎం టౌన్ కార్యదర్శి దొంతు సోమన్న అన్నారు, ఈ బజార్లో మున్సిపాలిటీ వాళ్లు తట్టేడు మట్టి పోసిన పాపన్న పోలేదని అన్నారు, ఈ బజార్లో రోడ్లు లేదు వీధిలైట్లు లేవు, అని వాపోయారు, ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్ స్పందించి, ఈ వార్డులో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిపిఎం పక్షాన దశగా ఉద్యమాలు చేస్తామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఓర ఉపేంద్ర, ధనలక్ష్మి, దొంతు మమత, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 ల(సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ , పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ , డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి , మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ %సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణకు గర్వకారణమైన మహనీయుడు. 17వ శతాబ్దంలో సామాన్య ప్రజల హక్కుల కోసం మొఘల్ అరాచకానికి వ్యతిరేకంగా స్వరాజ్యాన్ని స్థాపించిన గొప్ప నాయకుడు. పేదలు, రైతులు, కూలీలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన విప్లవయోధుడు. ఈ విగ్రహం కేవలం రాయి కాదు,



మన చరిత్రకు సాక్ష్యం, మన భవిష్యత్తుకు ప్రేరణ" అని తెలిపారు. ఇలాంటి మహనీయుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం తన పక్షాన గర్వకారణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**సదాశివనగర్ ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని తిర్మాన్ పల్లి, కల్వరాల్, పద్మాజీవాడి, మోడేగా%శీ%, ధర్మరావుపేట, అమర్లబండ గ్రామాలలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. లబ్ధిదారులు స్పందిస్తూ, పనుల నాణ్యత, పురోగతి పట్ల సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ.. పేదోడు ఇల్లు కట్టి గృహప్రవేశం చేసిన రోజే విజయం సాధించిన వాళ్ళం అవుతమణి అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ కాలనీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ ని కలిసి నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్, ఎంపీడీవో సంతోష్ కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు లింగ గౌడ్, మద్దెల బాగయ్య వడ్ల రాజేందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 33 వ రోజుకు చేరిన రైతుల రిలే దీక్షలు




నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్) మక్తల్ నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందే వరకు పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ తెలియజేశారు. నారాయణపేట మున్సిపల్ పార్కు వద్ద భూనిర్వశితుల చేపట్టిన రిలే దీక్షలు శనివారంతో 33 వ రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం భూ నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఈ ఉద్యమం తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం లగచర్లలో 20 లక్షలు పరిహారం అందిస్తూ ఒకరికి ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు తదితర బెనిఫిట్స్ కలగజేస్తున్న ప్రభుత్వం నారాయణపేట జిల్లా వాసుల పైన ఎందుకు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నెల రోజులకు పైగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా ఉండడం సరైన పద్ధతి కాదన్నారు. భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. భూ నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రామిరెడ్డి, ధర్మరాజు, కుర్వ హన్మంతు, లక్ష్మీకాంత్, బలరాం, నరహరి, పవన్, తదితరులు పాల్గొన్నారు.


## 'సమాచార హక్కు చట్టంతో అవినీతిని నిర్మూలించాలి'



గద్వాల ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్) సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి ప్రభుత్వంలో అవినీతిని ఎదుర్కోవడానికి ప్రజలను ప్రోత్సహించడం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ముఖ్య ఉద్దేశమని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డా. చంటి ముదిరాజ్ అన్నారు. గురువారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సభ్యులు ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా కార్యాచరణ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ,సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అనేది సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడానికి,పౌరులకు సమాచారాన్ని పొందే హక్కును ఉపయోగించడంలో సహాయపడటానికి ఏర్పడిన కమిటీ అన్నారు. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని,సమర్థవంతంగా అమలు చేయడానికి, పర్యవేక్షించడానికి ప్రభుత్వంతో కలిసి కమిటీ పనిచేస్తుందన్నారు. ఈ సదస్సుకు గద్వాల్ జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకటేశం, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్. దిలీప్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపినాథ్ కట్టెకోల,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై. కార్తీక్ రెడ్డి, నవీన్, శ్రీధరన్, ఎం ప్రతాప్, ఈరన్న గౌడ్, కాంచన వెంకటేష్, కాంచన లింగన్న, కే అశోక్ కుమార్ రెడ్డి,బోయ నాగరాజు,ఎం హనుమంతు,బి సిద్దయ్య, బోయ రామాంజనేయులు, డీలర్ కృష్ణ, రమేష్, శ్రీకాంత్, నరేష్, నాగేష్, అంజి, బషీర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సంగంబండ జలాశయంలోకి భారీ వరద ఉధృతి

– 5 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్న అధికారులు



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్) ఎగువ కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తూ భారీగా వరద నీరు నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి వచ్చి చేరుతుండడంతో అప్రమత్తమైన ఇరిగేషన్ అధికారులు డిఈ సురేష్,ఏఈలు సంజీవ్, భానుచంద్ 5 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి ఎగువ పెద్దవాగు నుండి 2500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో మూడు గేట్ల ద్వారా 2500 క్యూసెక్కుల వరదనీరు దిగువకు చేరుతుంది. సంగంబండ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిలువ 3.317 టీఎంసీలు కాగా ప్రస్తుతం రిజర్వాయర్ లో 2.77 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. ఎగువ పెద్దవాగు నుండి వస్తున్న వరద నీటిని అధికారులు 5 ఐదు గేట్ల ద్వారా యధావిధిగా దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా డి ఈ సురేష్ మాట్లాడుతూ సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ దిగువ పెద్దవాగు పరివాహ ప్రజలు ఎవరు కూడా వాగులోకి వెళ్ళవద్దని అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ్‌లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే




దేవరకద్ర ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్) నియోజకవర్గంలో పలు మండలాలకు సంబంధించి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శనివారము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు ముందంజలో ఉంటారని ఆయన అన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి మహిళలకు ఒక వరం లాంటివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– విశ్వజన సంక్షేమమే విశ్వహిందూ పరిషత్ లక్ష్యం: విశ్వహిందూ పరిషత్ వి భీమ్ రెడ్డి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్) విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని నారాయణపేట రోడ్డు తిలక్ మార్గ్ నందు,అంబేద్కర్ చౌరస్తా యందు నేతాజీ మార్క్ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఓంకార కాషాయ ధ్వజాలను ఎగరవేసి శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలోస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. 1964 వ సంవత్సరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి రోజుననే ముంబైలోని సాందీపని ఆవాసంలో పరమ పూజనీయ మాధవరావు సదాశివరావు గొల్వాల్కర్ విశ్వహిందూ పరిషత్ ను స్థాపించారని సూచించారు. ప్రతి హిందువు హిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులై హైందవ ధర్మాన్ని,సంస్కృతి సాంప్రదాయాలను, కాపాడాలని సూచించారు. భగవాన్ శ్రీకృష్ణుడు జీవితం సర్వ మానవాళికి ఆదర్శనీయమని, పూజనీయమని,ధర్మ పరిరక్షణకై శ్రీకృష్ణుడు చూపిన మార్గదర్శనములో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహా కాయదర్శి భాస్కర్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, వాకిటి భీమన్న, మల్లికార్జున రావు, తిరుపతి శ్రీను, బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా సహా సంయోజక్ పసుపుల భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, సాహ సంయోజక్ శివ, పరశు రాం, నర్సింహా రెడ్డి, కృష్ణ మూర్తి,బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల హక్కులకై ఉద్యమిద్దాం

– ఎమర్జెన్సీని మించిన ఆపరేషన్ కగార్‌ను నిలువరిద్దాం



గద్వాల ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్) భారతంలో గత ఏడు నెలలుగా మావోయిస్టుల ఏరివేతలో భాగంగా అమాయకులైన ఆదివాసీలను ఎన్కౌంటర్లకు హత్యలు చేసి వాళ్లకు డ్రస్సులు తొడిగించి మావోయిస్టులనిముద్ర వేయడంవల్లఆదివాసుల జీవించే హక్కుకు బంధం కలుగుతుంది. కావున భారత రాజ్యాంగం ప్రకారం జీవించే హక్కును కాపాడవలసిన ప్రభుత్వం,ఆదివసుల జీవితాలను చిద్రం చేస్తుంది కావున కేంద్ర ప్రభుత్వ బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగే పోరాటంలో ఆదివాసులు బలి చేయడందుర్మార్గం గతంలో ఆదివాసీ మహిళ ఆరు నెలల పాపకు పాలిస్తుండగా పోలీసుల కాల్పుల్లో ఆరు నెలల అమ్మాయి చనిపోయింది దీనిబట్టి ప్రభుత్వం నక్సలైట్ల పేరుతో ఆదివాసులను కూడా భయభ్రాంతులకు గురిచేసి అడవిని కాళీ చేయించి. పెట్టుబడుదారులకు అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపద వారికి కట్టబెట్టాలని ప్రభుత్వం కుట్రపూరితంగా ఆపరేషన్ కగారు పేరుతో ఉద్యమకారు కారులను అంతం చేస్తామని ప్రకటించడం అంటే జీవించే హక్కు ఆర్టికల్ 21 ధిక్కరించడమే అవుతుంది. ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం మావోయిస్టుల పేరుతో గడ్చిరోలి ప్రాంతాలలో ఆదివాసుల జాతి హననం కొనసాగుతున్నది ఆ ప్రాంతాలలో 28 రకాల ఏడు లక్షల కోట్ల ఖనిజ సంపద ఇతర అడవి సంపదను దోచిపెట్టడానికి కార్పొరేట్ సంస్థలతో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న 175 ఒప్పందాలను అమలు చేయడం కోసం ప్రజలపై చేస్తున్న కార్పొరేట్ యుద్ధమే అతర్యుద్ధం. మనదేశంలో 461 ఆదివాసి తెగలు ఉండగా 92 శాతం మంది అడవి పైనే ఆధారపడి జీవిస్తున్నారు. పాలకులు అధికారులు పోలీసు యంత్రాంగం కార్పొరేట్ సంస్థలు క్రిమినల్స్ కలిసి,కుమ్మక్కై ఆదివాసుల సంపదను దోపిడీ చేస్తున్నారు. దోపిడి నిరాఘటంగా కొనసాగడానికి అక్కడున్న ఆదివాసీలను అక్కడినుండి ఖాళీ చేయించి వెళ్ళగొట్టాలి అందుకోసం మొత్తం ఆదివాసి సమాజాన్ని భీతావహనం చేయాలి. ఆదివాసీల 1996 పేసా చట్టం 2006 హక్కుల చట్టం రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్లో వారికి ఉన్న హక్కులను అడగకుండా చేయాలి అందుకే రెండు మూడు కిలోమీటర్ల చొప్పున వందలాది పోలీస్ క్యాంపులను నెలకొల్పి,లక్షలాది పోలీసు బలగాలను మోహరించి. ఆదివాసులు రోజువారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న యుద్ధమే ఆపరేషన్ కగార్ ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం ఒక కార్పొరేట్ సంస్థకు బస్తర్ లో900 ఎకరాలు భూమిని అప్పజెప్పి కేంద్ర పర్యావరణ శాఖ గడ్చిరోలిలో 1,20,000 చెట్లను కొట్టి వేయడానికి అనుమతించింది. పర్యావరణం దెబ్బతిని మానవజాతి,జంతువులుపక్షులు వాటి ఉనికికి తీవ్రమైన సంక్షోభానికిగురి కాబోతుంది. ఆదివాసి జీవించే హక్కుకు మాత్రమే కాదు. ఈ భూమిపై జీవిస్తున్న సకల మానవకోటికి జీవించే హక్కుకు పర్యావరణం వల్ల నష్టం జరుగు తోంది. కాబట్టి వెంటనే ప్రభుత్వం ఆపరేషన్ కంగార్ నిలిపివేసి శాంతి చర్చలు జరిపి అడవులను ఆదివాసుల జీవించే హక్కులను కాపాడుతూ పర్యావరణాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా శాఖ,కన్వీనర్,కే, గోపాల్,తెలంగాణ రైతాంగ వేదిక రాష్ట్ర కార్యదర్శి,చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ బి,జ్యోతి, గద్వాల జిల్లా కమిటీ నాయకురాలు వెంకటమ్మ,తెలంగాణ ప్రజ ఫ్రంట్ రాష్ట్ర కోకన్వీనర్,శంకర ప్రభాకర్,ఉమ్మడి జిల్లా ఉప అధ్యక్షుడు పి నాగరాజు,పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,ఎండి సుభాన్, తెలంగాణ జన సమితి గద్వాల్ జిల్లా నాయకులు ఆలూరు ప్రకాష్ గౌడ్. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఇగ్బాల్, సిపిఐ పార్టీ గద్వాల జిల్లా కార్యదర్శి బి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

– స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి




మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్) శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని అతీ పురాతనమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణం తర్వాత శ్రీ వేణుగోపాలస్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన తర్వాత ఆలయంలో నిర్వహిస్తున్న తొలి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అనాదిగా వస్తున్న సాంప్రదాయ ప్రకారం శ్రీకృష్ణ జన్మాష్టమికి ఒకరోజు ముందే కాలినడకన యువకులు పసుపుల గ్రామ సమీపంలో ప్రవేశిస్తున్న కృష్ణా నదికి వెళ్లి పుణ్య స్థానాలు ఆచరించి తీసుకువచ్చినటువంటి పవిత్ర కృష్ణ నది జలాలతో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రతి ఏటా శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించేటటువంటి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమం నేటి నుంచి ఒక సాంప్రదాయంగా కొనసాగాలన్న ఉద్దేశంతో మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి లలిత స్వామివారికి పట్టు వస్త్రాలను ఆలయ కమిటీ సభ్యులు,భజన భక్తులు గ్రామ శివారు నుండి కురువ డోలు చప్పుడులతో భజన పాటల మధ్య ఊరేగింపుగా శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి లలిత స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు నది జలాలతో శ్రీ వేణుగోపాల స్వామి వారికి అభిషేకం, పంచామృత అభిషేకం తో పాటు ప్రత్యేక అలంకరణ చేసి స్వామివారికి మహా మంగళహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేష్ చారి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం రాత్రి 11:51 నిమిషాలకు శ్రీకృష్ణుడు జన్మిస్తాడని అనంతరం ఉయ్యాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు పాలఉట్ల కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,భజన బృందం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు..

– స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే.. సీసీ కుంట రూపురేఖలు మారుస్తా.. ఎంపీ డీకే అరుణమ్మ





దేవరకద్ర ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్) అభివృద్ధి విషయంలో తాను రాజు పడే లేదు అని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే సీసీ కుంట రూపులేఖలు మారుస్తామని పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ అన్నారు. శనివారము నియోజకవర్గ పరిధిలో చిన్నచింతకుంట మండల కేంద్రంలో రూ.18లక్షలతో ఎంపీ నిధులతో నిర్మించనున్న 2 కమ్యూనిటీ హాల్స్ పనులకు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి డీజే అరుణమ్మ భూమి పూజ చేశారు. అంతకు ముందు వాల్మీకి దేవాలయం, మాతా గంగా భవాని ఆలయాల్లో ప్రత్యేక పుజలు చేశారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రూ. 18 లక్షల ఎంపీ నిధులతో 2 కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. అని ఆమె తెలిపారు. త్వరలో పూర్తి చేసుకొని వీటిని ప్రారంభించుకుంటాము అని ఆమె చెప్పారు. అభివృద్ధి విషయంకో రాజీపడేది లేదు అని ఆమె అన్నారు. నాకు ఎంపీ కోటా కింద వచ్చే నిధులలో ఒక్కో నియోజకవర్గానికి రూ.65 లక్షల చొప్పున నిధులు ఇస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నాం అని ఆమె తెలిపారు. ఇప్పటికే సీసీ కుంటలో రూ. 2.05 లక్షల ఎంపీ నిధులతో హై మాక్స్ ఎల్ఈడి లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని ఆమె తెలిపారు. అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాము అని ఆమె చెప్పారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాలేదు గత పదేళ్ల బి ఆర్ఎస్ పాలన చూశారు, ఇప్పుడు మోసపూరిత కాంగ్రెస్ పాలననూ చూస్తున్నారు అని ఆమె చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి బీజేపికి అవకాశం ఇవ్వండి ఈసారి సీసీ కుంట మండలంలో అన్ని గ్రామాల సర్పంచ్ లను గెలిపించండి అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటాను అని ఆమె తెలిపారు. కేంద్రం నుంచే ప్రతి రూపాయిని ప్రజలకు చేరవేసే బాధ్యత నాది అని ఆమె అన్నారు. కేంద్రం నుంచి వచ్చే పైసలతోనే ప్రజలకు లబ్ది చెందుతుందని లోకల్ బాడీ ఎన్నికల్లో గెలిస్తే కేంద్రం చేసే పనులు, పథకాలు తెలుస్తాయి అని ఆమె అన్నారు. పీఎం ఆవాస్ యోజన కింద నిరుపేదలకు ఇల్లు కట్టిస్తున్నాం అని ఆమె తెలిపారు. రైతులకు కిసాన్ సమ్మాన్ ఏడాదికి 12వేల చొప్పున నిదులు ఇస్తున్నాం అని ఆమె చెప్పారు. ఒక ఎకరాకు ఏడాదిలో 20 వేల చొప్పున ఎరువులపై సబ్సిడీ ఇస్తున్నాం అని ఆమె తెలిపారు. ఇచ్చిన మాటను తప్పుండా అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్న ఘనత ప్రధాని మోదీ దే గ్రామాల్లోని పొలాల్లో మందులు పిచికారి చేసుకునేలా కేంద్రం సబ్సిడీపై రైతులకు డ్రోన్స్ ఇస్తోంది అని ఆమె తెలిపారు. బోయ వాల్మీకిలకు భరోసా బోయ వాల్మీకిలను ఎస్టి జాబితాలో చేర్చాలని ఇప్పటికే పార్లమెంట్ లో నేను కొరాను, ఇదే విషయమై కేంద్ర మంత్రిని కూడా కలిశాము అని ఆమె చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూలంగా ఉన్నది అని ఆమె తెలిపారు. ఈ విషమై ఇప్పటికే రాజ్యసభలో ఎంపీ లక్ష్మణ్ కూడా ప్రస్తావించారు అని ఆమె తెలిపారు. వాల్మీకిలను ఎస్టి జాభితలలో చేర్చేలా నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అని ఆమె చెప్పారు. నా పార్లమెంట్ పరిధిలో ఉన్న బోయ వాల్మీకిలను ఎస్టి జాబితాలో చేర్చాలని మాట్లాడితే కొందరు అభ్యంతరం చెబుతున్నారు అని ఆమె అన్నారు. ఇలాంటి అపోహలు అన్ని పోయి మీ చిరకాల కల ఎస్టి జాభితాలో చేర్చేలా నా వంతు కృషి చేస్తాను అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పాలమూరు పార్లమెంట్ బిజెపి కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, నంబిరాజు, రమేష్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద రెండు గేట్లు ఓపెన్

– సందర్శకులు తాకిడి



దేవరకద్ర ఆగస్టు 16 (సాక్ష్యం న్యూస్) ఉమ్మడి జిల్లాలోని భారీ మధ్యతరః ప్రాజెక్ట్ అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద వరద నీరు ఎక్కువగా రావడంతో అధికారులు శనివారం ఉదయం రెండు గేట్లను ఓపెన్ చేసి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో అక్కడ సందర్శకుల తాకిడి కూడా పెరిగింది. గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టు దగ్గర 31 అడుగులకు నీరు చేరింది. మొత్తం 33 అడుగులకు గాను 31 ఫీట్ల వద్ద నీరు ఉన్నది. ఇన్ఫ్లో 1500 క్యూసెక్కుల నీరు ఉండగా ఔట్ ఫ్లో 1 500 క్యూసెక్కులు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 2.270 టిఎంసిలు ఉండగా ప్రస్తుతం నీటి నిలవ 2.2 టీఎంసీలు నీరు ఉన్నాయని అధికారులు తెలిపారు. చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ డ్యాం సందర్శించారు. ఏదైనా అవసరం ఉంటే కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు చెప్పారు.



# చెన్నై సూపర్ కింగ్స్ పై అశ్విన్ ఆరోపణలు

స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన ఆరోపణలను 'అసత్యం' అని చెన్నై సూపర్ కింగ్స్ కొట్టిపారేసింది. %ఖూా% 2025లో డెవాల్డ్ బ్రెవిస్‌ను సంతకం చేయడానికి %జూఖ% ఫ్రాంచైజీ సీక్రెట్‌గా ఎక్కువ డబ్బులు ఇచ్చిందని అశ్విన్ సంచలన ఆరోపణలు చేశాడు. వాస్తవానికి, చెన్నై జట్టుకు గుర్జపనీత్ సింగ్ స్థానంలో ప్లేయర్ కావాలి, అతని స్థానంలో గత సీజన్‌లో డెవాల్డ్ బ్రెవిస్ ను సీఎస్కే తీసుకుంది. చాలా జట్లు ఈ యువ దక్షిణాఫ్రికా బ్యాటర్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకోవాలని కోరుకున్నాయి. కానీ చెన్నై సూపర్ కింగ్స్ ఎక్కువ డబ్బులు ఆఫర్ చేసి సఫారీ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకుందని అశ్విన్ ఆరోపించాడు. దీనిని సోషల్ మీడియాలో 'మోసపూరిత ఒప్పందం' అని కూడా పేర్కొన్నాడు. అశ్విన్ చేసిన ఆరోపణలను తప్పు అని చెన్నై సూపర్ కింగ్స్ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా తేల్చింది. %శ%లో పోస్ట్ చేస్తూ, %జూఖ% ఫ్రాంచైజీ ఇలా రాసుకొచ్చింది. "డెవాల్డ్ బ్రెవిస్ %ఖూా% ప్లేయర్ రెగ్యులేషన్స్ 2025-2027, క్లాజ్ 6.6 ప్రకారం రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా అగ్రిమెంట్ చేసుకున్నాడు. దాంతో బ్రెవిస్‌ను నిబంధనలను అనుసరించి సంతకం చేశారని ఫ్రాంచైజీ నిర్ధారించింది." 2025లో జట్టు డెవాల్డ్ బ్రెవిస్‌ను 2.2 కోట్ల రూపాయలకు తమ జట్టులో చేర్చుకుంది. గుర్జపనీత్ సింగ్‌ను వేలంలో కొనుగోలు చేసిన మొత్తం సైతం ఇదే. %ఖూా%లో రీప్లేస్‌మెంట్ నిబంధనల ప్రకారం, గాయపడిన ఆటగాడికి బదులుగా వేలంలో కొనుగోలు చేసిన దానికంటే ఎక్కువ మొత్తం ఏ ప్లేయర్‌కు ఇవ్వకూడదు. అదే సమయంలో, ఒక ఆటగాడిని సీజన్ మధ్యలో రీప్లేస్‌మెంట్‌గా తీసుకువచ్చినా, జట్టు మిగిలిన మ్యాచ్‌ల ప్రకారం ఆటగాడికి లభించే మొత్తంలో కోత విధించనున్నారని తెలిసిందే. తన యూట్యూబ్ ఛానెల్‌లో రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ, " %ఖూా% 2025 రెండవ భాగం చాలా బాగుంది. డెవాల్డ్ బ్రెవిస్ కోసం 2-3 జట్లు ప్రయత్నించాయి. కానీ వారు ఎక్కువ డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా లేరు. దాంతో రంగంలోకి దిగిన %జూఖ% బ్రెవిస్‌తో సంతకం చేసుకుంది. బ్రెవిస్ డిమాండ్ ఏమిటంటే, 'నేను ఇప్పుడు జట్టులో చేరి బాగా ఆడుతున్నాను, కాబట్టి నాకు మరింత డిమాండ్ పెరిగింది. అందువల్ల, నాకు డిమాండ్ తగ్గట్లుగా డబ్బు ఇవ్వాలి.' అని కోరాడు. యువ ఆటగాడితో బేరసారాలు చేసిన మాజీ ఛాంపియన్ సీఎస్కే డేవాల్డ్ బ్రెవిస్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకోవడంలో విజయం సాధించింది. దాని ఫలితంగా %జూఖ% జట్టు బ్రెవిస్ రూపంలో ఒక బెస్ట్ ప్లేయర్‌ను పొందింది. కానీ రూల్స్ విరుద్ధంగా అతడికి రీప్లేస్‌మెంట్ అయిన ఆటగాడికి ఇచ్చే దాని కంటే సీఎస్కే ఎక్కువ చెల్లించి రూల్స్ బ్రేక్ చేసింది. బెస్ట్ ప్లేయర్‌ను సైతం దక్కించుకోవడంలో సఫలమైందని' అశ్విన్ పేర్కొన్నాడు. అయితే అశ్విన్ నిరాధార ఆరోపణలు చేశాడని సీఎస్కే మేనేజ్‌మెంట్ ఘాటుగా స్పందించింది.

# కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ

## మరోసారి అదరగొట్టిన డెవాల్డ్ బ్రెవిస్



సౌతాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రేవస్ క్రికెట్ ప్రపంచాన్ని ఒక ఊపు ఊపేస్తున్నాడు. ఈ 22 ఏళ్ల యువ ఆటగాడు ఇప్పుడు ఆస్ట్రేలియాపై మూడో టీ20 మ్యాచ్‌లో మరో విధ్వంసక హాఫ్ సెంచరీ సాధించాడు. కేవలం 26 బంతుల్లోనే 53 పరుగులు చేసి, తనదైన స్టైల్లో ఆస్ట్రేలియా బౌలర్లను ఉతికి ఆరేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 6 భారీ సిక్సులు కొట్టడం విశేషం. జూనియర్ ఏబీ డివిలియర్స్ అని పిలుచుకునే బ్రేవస్, ఇదే సిరీస్‌లో ఇంతకుముందు ఓ సెంచరీ కూడా సాధించాడు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య మూడో, చివరి టీ20 మ్యాచ్ కైర్న్స్ మైదానంలో జరిగింది. ఈ సిరీస్ 1-1తో సమంగా ఉండటంతో, ఈ మ్యాచ్ ఇరు జట్లకు కీలకంగా మారింది. మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు కేవలం 49 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అలాంటి క్లిష్ట సమయంలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన బ్రేవస్ మొదట నెమ్మదిగా ఆడాడు. తన మొదటి 10 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత గేర్ మార్చి, తర్వాతి 16 బంతుల్లోనే 42 పరుగులు సాధించి తన తుఫాన్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. అతను కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి, ఆస్ట్రేలియాపై అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్‌గా తన రికార్డును తానే అధిగమించాడు. ఈ సిరీస్‌లో ఇంతకుముందు అతను 25 బంతుల్లోనే ఫస్ట్ హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో బ్రేవస్ బ్యాటింగ్ స్ట్రోక్స్‌లో హైలైట్ 10వ ఓవర్. ఆస్ట్రేలియా బౌలర్ ఆరోన్ హార్డీ వేసిన ఆ ఓవర్లో బ్రేవస్ ఒంటరిగా 26 పరుగులు సాధించాడు. ఆ ఓవర్లో ఒక వైడ్ బాల్ కూడా రావడంతో మొత్తం 27 పరుగులు వచ్చాయి. హార్డీ ఓవర్లో మొదటి రెండు బంతుల్లో కేవలం 2 పరుగులు మాత్రమే వచ్చాయి. ఆ తర్వాత బ్రేవస్ వరుసగా నాలుగు సిక్సులు బాది ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. ఈ ఇన్నింగ్స్‌లో బ్రేవస్ 26 బంతుల్లో 203 స్ట్రైక్ రేట్‌తో 53 పరుగులు చేశాడు. ఇందులో ఒక ఫోర్, ఆరు సిక్సులు ఉన్నాయి. ఒకే సిరీస్‌లో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో, బ్రేవస్ భవిష్యత్తులో దక్షిణాఫ్రికా క్రికెట్‌కు ఒక గొప్ప ఆశాకిరణంగా మారనున్నాడు. అతని షాట్ సెలక్షన్స్, స్టైల్ చూస్తుంటే క్రికెట్ అభిమానులకు ఏబీ డివిలియర్స్‌ను గుర్తు చేస్తున్నాడు.

# పాక్ సీనియర్ క్రికెటర్ల జీతాలు కట్!!

పాకిస్థాన్ క్రికెట్ జట్టు ఆటతీరు రోజు రోజుకు దిగజారిపోతోంది. గత కొద్ది రోజులుగా పేలవ ప్రదర్శనలతో సిరీస్‌లను కోల్పోతుంది. రీసెంట్‌గా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ కోల్పోయింది. ఆటగాళ్ల పేలవ ప్రదర్శనతో తరచూ వైఫల్యాలు ఎదురవుతుండడంతో పాక్ క్రికెట్ బోర్డు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి పీసీబీ సిద్ధమవుతోంది. జట్టులో సీనియర్ క్రికెటర్ల



జీతాలను బోర్డు త్వరలోనే తగ్గించబోతోందని వార్తలు వస్తున్నాయి.ప్రస్తుతం పీసీబీ కాంట్రాక్టులు ఉన్న ఆటగాళ్లకు భారీ మొత్తంలోనే చెల్లిస్తుంది. గతేడాది జీతాలు కూడా పెంచింది. బాగా ఆడేగాలా ప్రోత్సహకాలు అందిస్తుంది. కానీ, ఆటగాళ్ల తీరు మాత్రం పేలవంగానే సాగుతోంది. ముఖ్యంగా గత రెండేళ్లుగా ప్రపంచ వేదికల్లో పాకిస్థాన్ ప్రదర్శన చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. సిరీస్ సిరీస్‌కూ గ్రాఫ్ పడిపోతుంది. దీంతో కాంట్రాక్ట్ ఆటగాళ్ల ఒప్పందం నుంచి కేటగిరీ ఎ లోని ప్లేయర్ల శాలరీల్లో కోత పెట్టాలని బోర్డు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సెంట్రల్ కాంట్రాక్ట్‌లో ఉన్న ప్లేయర్లకు రెవెన్యూలో 3 శాతం ఇస్తున్నారు. దీంతో ప్లేయర్లకు భారీ మొత్తంలో ప్రస్తుతం శాలరీలు అందుతున్నాయి. కానీ ఈ రెవెన్యూ షేర్‌ను నిలిపివేయాలని పాక్ బోర్డు ఆలోచన చేస్తుంది. ఇది జరిగితే, సీనియర్ ఆటగాళ్ల సంపాదన తగ్గిపోతుంది. ఇందులో బాబర్ అజామ్, రిజ్వాన్ వంటి స్టార్ ప్లేయర్లు శాలరీలు తగ్గవచ్చు! బోర్డు ఒప్పందం ప్రకారం ఒక ఆటగాడికి టెస్టు మ్యాచ్‌కు రూ. 12 లక్షలు లభిస్తుంది. అలాగే వన్డే మ్యాచ్‌కు రూ. 6 లక్షలు, టీ20కి రూ. 4 లక్షలు చెల్లిస్తున్నారు. దీంతో ఏ కేటగిరీలోని క్రికెటర్లకు ప్రతినెలా రూ. 6.57 లక్షల పాకిస్థానీ రూపాయలు ఇస్తారు. ప్రస్తుతం బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ ఇద్దరే ఈ కేటగిరీలో ఉన్నారు. ఒకవేళ ఐసీసీ రెవెన్యూ వాటాను తొలగిస్తే, ఈ ఇద్దరు ఆటగాళ్లు ఎక్కువగా నష్టపోతారు.అయితే కొన్నినెలలుగా %ూజదీ% ఆటగాళ్లపై ఖర్చును పెంచింది. గత సంవత్సరంతో పోలిస్తే రిటైనర్‌షిప్ బడ్జెట్ కూడా పెరిగింది. కానీ, ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులను మాత్రం పెంచేలేదు. అదే సమయంలో బోర్డుకు ఆదాయం మాత్రం పెరగలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్‌లో జరగడం వల్ల పీబీసీ కొంత వరకూ ఆదాయం కోల్పోయిందనే చెప్పాలి. ఈ టోర్నీలో భారత్ తమ మ్యాచ్‌లు హైబ్రిడ్ మోడ్‌లో ఆడింది. తాజాగా పాక్, విండీస్ పర్యటనలో మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోల్పోయింది. విండీస్‌పై వన్డే సిరీస్ కోల్పోవడం పాక్‌కు 34ఏళ్ల తర్వాత తొలిసారి ఇదే. ఈ సిరీస్‌లో పాక్ తొలి మ్యాచ్‌లో నెగ్గినా, తర్వాత రెండు వన్డేల్లో ఓడి సిరీస్ కోల్పోయింది. ఇలా రెండేళ్లుగా ఆటగాళ్ల ప్రదర్శన పడిపోవడంమే జీతం తగ్గించడానికి అతిపెద్ద కారణంగా తెలుస్తుంది.ఈ ఏడాది పాకిస్థాన్ మూడు టెస్టు మ్యాచ్‌లు ఆడగా అందులో ఒక టెస్టులోనే నెగ్గింది. ఇక 11 వన్డేలు ఆడితే 2 మ్యాచ్‌ల్లోనే విజయం సాధించారు. ఇక టీ20ల్లోనూ అదే ప్రదర్శన కనబర్చారు. 2025లో పాక్ ఇప్పటివరకు 14 మ్యాచ్‌లు ఆడింది. అందులో 7 మ్యాచ్‌లు నెగ్గగా, మరో 7 మ్యాచ్‌లు ఓడింది. ఇక రీసెంట్‌గా బంగ్లాదేశ్, వెస్టిండీస్‌పై ఓటమి పీసీబీని మరితం కోపానికి గురి చేసింది.

# ఆసియా కప్‌లో గిల్‌కు నో ఛాన్స్!

2025 ఆసియా కప్‌కు సమయం దగ్గరపడుతోంది. సెప్టెంబర్ 9న ఈ టోర్నీ ప్రారంభమై, 28న ఫైనల్‌తో ముగుస్తుంది. ఈ టోర్నీకి యూఏఈ వేదిక కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు సెలక్టర్లకు సైతం జట్టు ఎంపిక సవాల్‌గా మారనుంది. దీంతో జట్టు ఎలా ఉండనుంది? ఎవరెవరు చోటు దక్కించుకోనున్నారు? అవేవి ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో ఆసియా కప్‌కు టీమ్‌ఇండియా జట్టును ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో చోటు దక్కకపోవచ్చని క్రీడా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఇటీవల ముగిసిన



అండర్సన్- తెండుల్కర్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై గిల్ అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్‌లో అతడే టాప్ స్కోరర్. నాలుగు సెంచరీలు సహా 754 పరుగులు చేశాడు. అటు రోహిత్ రిటైర్మెంట్ తర్వాత కెప్టెన్ నియమితుడైన గిల్, సారథిగానూ ఆకట్టుకున్నాడు. అలా బ్యాటర్‌గా, కెప్టెన్‌గా రాణించినా గిల్‌కు ఆసియాకప్‌లో మాత్రం ఆడే అవకాశం దక్కకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం టీమ్‌ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్. అతడి సారథ్యంలో గత కొన్ని సిరీస్‌ల్లో టీమ్‌ఇండియా రాణిస్తోంది. అందుకే టీ20 జట్టులో ప్రయోగాలు చేయడానికి బీసీసీఐ సెలెక్టర్లు మొగ్గు చూపడం లేదట. టీ20ల్లో అభిషేక్ శర్మ, సంజు శాంసన్ రాణిస్తున్నారు. ఈ జోడీ అద్భుత ఆరంభాలు అందిస్తుంది.అందుకే ఓపెనింగ్ జోడీని సెలెక్టర్లు మార్చే సాహసం చేయడం లేదని తెలుస్తోంది. మిడిలార్డర్ కూడా పటిష్ఠంగానే ఉంది. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రింకు సింగ్ ఉన్నారు. దీంతో మిడిలార్డర్‌లో కూడా పోటీ తీవ్రంగా ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్ పేరును ఆసియా కప్ జట్టుకు పరిశీలించకపోవచ్చు! గిల్‌తోపాటు యశస్వీ జైస్వాల్‌కు కూడా మొండి చెయ్యి ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అతడిని ప్రస్తుతం రెడ్ బాల్ క్రికెట్ మీద ఎక్కువ దృష్టి పెట్టమని సెలెక్టర్లు సూచించినట్లు ప్రచారం సాగుతోంది. అలాగే శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్‌కు కూడా ఈ ఆసియా కప్ జట్టులో స్థానం దక్కకపోవచ్చు. కానీ ఈ జట్టు కూర్పుపై క్లారిటీ రావాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే!ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్‌లో సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌తోనే భారత్ జర్నీ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌కు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికకానుంది. తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో హై వోల్టేజ్ మ్యాచ్ ఉంది. ఇక సెప్టెంబర్ 19న అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో ఒమన్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది టీమ్‌ఇండియా. 2026 టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఆసియా కప్‌ను పొట్టి ఫార్మాట్‌లోనే నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. 2023లో వన్డే ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీ ఈసారి టీ20 ఫార్మాట్లో అలరించనుంది. దీంతో స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇందులో ఆడే ఛాన్స్ లేదు.



# పాండ్యా సన్‌రైజర్స్‌కు ఆడాల్సింది

## మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేయాల్సిందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. ఐపీఎల్ 2012కి ముందు హార్దిక్ పాండ్యా గురించి అప్పటి సన్‌రైజర్స్ హైదరాబాద్ మెంటార్ వీవీఎస్ లక్ష్మణ్‌కు చెప్పానని, కానీ అతను పట్టించుకోలేదన్నాడు. లక్ష్మణ్ తన మాట విని హార్దిక్ పాండ్యాకు అవకాశం ఇచ్చి ఉంటే హార్దిక్ పాండ్యా సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోనే కొనసాగేవాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ కామెంట్రీ ప్యానెల్ నుంచి ఇర్ఫాన్ పఠాన్‌ను బీసీసీఐ తప్పించిన విషయం తెలిసిందే. స్టార్ క్రికెటర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే ఇర్ఫాన్ పఠాన్‌పై వేటు పడినట్లు వార్తలు వచ్చాయి. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను విమర్శించడంతోనే ఇర్ఫాన్ పఠాన్‌పై వేటు పడిందని ప్రచారం జరిగింది. కానీ హార్దిక్ పాండ్యా ఫిర్యాదుతోనే తనను కామెంట్రీ ప్యానెల్ నుంచి తొలిగించారని ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో పఠాన్ స్పష్టం చేశాడు. తనకు హార్దిక్ పాండ్యాకు ఎలాంటి గొడవలు లేవని, కెరీర్ ప్రారంభంలో అతనికి చాలా అండగా నిలిచానని చెప్పాడు.'క్రికెట్ వ్యాఖ్యాతగా విమర్శించడం మా పని. బాగా ఆడితే కొనియాడటం.. ఆడకపోతే విమర్శించడం కామెంటేటర్లుగా మా బాధ్యత. హార్దిక్ పాండ్యాతో నాకు ఎలాంటి గొడవలు లేవు. నా తర్వాత బరోడా నుంచి వచ్చిన ఆటగాళ్లందరికి మేం అండగా నిలిచాం. దీపక్ హుడా, కృనాల్ పాండ్యా, హార్దిక్ పాండ్యాల్లో ఎవరూ కూడా ఇర్ఫాన్ పఠాన్, యూసఫ్ పఠాన్ మాకు సాయం చేయలేదని చెప్పలేదు.2012లో హార్దిక్ పాండ్యా గురించి సన్‌రైజర్స్ మెంటార్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌కు చెప్పాను. కానీ ఆయన నా మాట పట్టించుకోలేదు. దాంతో 2012లో హార్దిక్ పాండ్యా అన్‌సోల్డ్‌గా నిలిచాడు. నేను చెప్పిన మాట లక్ష్మణ్ విని ఉంటే హార్దిక్ పాండ్యా సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడేవాడు.హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినప్పుడు అతనికి నేను అండగా నిలిచాను. ముంబై అభిమానుల నుంచి వచ్చిన విమర్శలను తిప్పికొట్టాను. ఇక ఆటగాళ్లను కామెంటేటర్లు విమర్శించడం పెద్ద తప్పే కాదు. ప్రతీ ఆటగాడు విమర్శలు ఎదుర్కొనేవాళ్లే. సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్‌లు కూడా విమర్శలను ఎదుర్కొన్నవారే. కానీ కెప్టెన్సీ విషయంలో హార్దిక్ పాండ్యాపై విమర్శలు సరైనవి కావు.'అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.

# 10 ఫోర్లు, 4 సిక్సర్లతో విధ్వంసం

కరేబియన్ గడ్డపై పాకిస్తాన్ బౌలర్లను ఉతికి ఆరేశాడు ఓ ఆస్ట్రేలియా వికెట్ కీపర్, బ్యాటర్. అదిరిపోయే హాఫ్ సెంచరీ చేయడమే కాదు.. తన జట్టుకు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈ ఆటగాడు వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హెూప్‌తో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పడమే కాదు.. ఇంకా 16 బంతులు మిగిలి ఉండగానే టోర్నమెంట్‌లో తన జట్టుకు తొలి విజయాన్ని అందించాడు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్లు సీపీఎల్ 2025లో రెండో మ్యాచ్‌ను కేవలం 59 బంతుల్లో 114 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నారు. ఈ సమయంలో ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బెన్ మెక్‌డెర్మాట్ 10 ఫోర్లు, 4 సిక్సర్లతో అద్భుతమైన అర్ధ సెంచరీ సాధించాడు. వెస్టిండీస్ కెప్టెన్ కూడా అజేయంగా అర్ధ సెంచరీ సాధించడం విశేషం. రెండవ మ్యాచ్ సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్, గయానా అమెజాన్ వారియర్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. ఆండ్రీ ఫ్లెచర్ జట్టు తరపున అద్భుతంగా బ్యాటింగ్ చేసి 41 బంతుల్లో 60 పరుగులు చేశాడు. ఫ్లెచర్ తన ఇన్నింగ్స్‌లో ఒక ఫోర్, ఐదు సిక్సర్లు బాదాడు. అతడితో పాటు యువ ఆటగాడు జైద్ గల్లీ 24 పరుగులు సాధించాడు.

అమెజాన్ వారియర్స్ తరపున ఆల్ రౌండర్ డ్వేన్ ప్రిటోరియస్ నాలుగు ఓవర్లలో 43 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టగా.. ఇమ్రాన్ తాహిర్ రెండు వికెట్లు తీశాడు. బెన్ మెక్‌డెర్మాట్ ఈ 153 పరుగుల లక్ష్యాన్ని అత్యంత ఈజీగా కానిచ్చేశాడు. ఐదు వికెట్ల తేడాతో తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అమెజాన్ వారియర్స్ తొలి వికెట్‌ను ముందుగానే కోల్పోయింది. కానీ ఆ తర్వాత బెన్ మెక్‌డెర్మాట్, షాయ్ హెూప్‌తో కలిసి రెండో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ భాగస్వామ్యంలో మెక్‌డెర్మాట్ 39 బంతుల్లో 75 పరుగులు చేసి భీకర ఇన్నింగ్స్ ఆడాడు. తన ఇన్నింగ్స్‌లో అమెజాన్ వారియర్స్ బౌలర్లలో ఎవరినీ వదిలిపెట్టలేదు. అలాగే ఈ ఇన్నింగ్స్‌లో డాషింగ్ బ్యాట్స్‌మెన్.. పాకిస్తాన్‌కు చెందిన అబ్బాస్ అఫ్రిది వేసిన ఒకే ఓవర్‌లో 21 పరుగులు చేశాడు. దీనితో పాటు అతడు నసీమ్ షాను బౌండరీలతో వెల్‌కమ్ చెప్పాడు. బెన్ మెక్‌డెర్మాట్ మాత్రమే కాదు.. షాయ్ హెూప్ 56 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. అతడు తన ఇన్నింగ్స్‌లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. మెక్‌డెర్మాట్ వికెట్ పడిన తర్వాత కూడా.. ఓ ఎండ్‌లో హెూప్ వేగంగా పరుగులు రాబట్టాడు. తన జట్టును 16 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించాడు. ఆపై ఆల్ రౌండర్ మొయిన్ అలీ 19 పరుగులు చేసి అవుటయ్యాడు. సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. ఆ జట్టు తరపున అబ్బాస్ అఫ్రిది రెండు ఓవర్లలో 24 పరుగులకు రెండు వికెట్లు పడగొట్టగా.. నసీమ్ షా, ఫజల్హాక్ ఫరూఖీ, వకార్ సలాంఖేల్ చెరో వికెట్ తీశారు. ప్రారంభ ఓవర్లలో సెయింట్ కిట్స్ బౌలర్ నసీమ్ షా వేసిన ఓవర్‌లో బెన్ మెక్‌డెర్మాట్ క్యాచ్‌ను వదిలేశారు. ఆ సమయంలో అతడు 32 పరుగులు చేశాడు. ఆపై ఎవ్వరికీ ఛాన్స్ ఇవ్వకుండా బౌండరీల వర్షం కురిపించాడు.



# ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ చేతుల మీదుగా 'ఫైటర్ శివ' టీజర్ విడుదల

కౌండిన్య ప్రొడక్షన్స్, అరుణ గిరి ఆర్ట్స్ బ్యానర్ల మీద ఉన్నం రమేష్, నర్సింహ గౌడ్ నిర్మించిన చిత్రం 'ఫైటర్ శివ'. ప్రభాస్ నిమ్మల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మణికాంత్, ఐరా బన్సాల్ జంటగా నటించారు. ఈ మూవీలో సునీల్, వికాస్ వశిష్ట వంటి వారు కీలక పాత్రలను పోషించారు. ఈ క్రమంలో శనివారం (ఆగస్ట్ 16) నాడు 'ఫైటర్ శివ' టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ టీజర్‌ను ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ రిలీజ్ చేశారు.

'యముడుకి పోలీస్ ఉద్యోగం దొరికితే ఎలా ఉంటుందో చూపిస్తా..', 'నేను పవన్ కళ్యాణ్ లెక్క.. గెలిచే వరకు పోరాడుతా' వంటి పవర్ ఫుల్ డైలాగ్స్‌తో 'ఫైటర్ శివ' టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు. ఈ 'ఫైటర్ శివ' టీజర్‌ను గమనిస్తే ఫుల్ యాక్షన్ ఓరియెంటెడ్ మాస్ కమర్షియల్ సినిమాని చూడబోతోన్నామని అర్థం అవుతోంది. టీజర్ లాంచ్ అనంతరం..

హీరో మణికాంత్ మాట్లాడుతూ .. 'నన్ను హీరోని చేయాలని ఈ 'ఫైటర్ శివ' కోసం మా నాన్న గారు చాలా కష్టపడ్డారు. పెట్టిన ప్రతీ రూపాయిని వడ్డీతో సహా ఇండస్ట్రీ నుంచి తీసుకు వెళ్తాను. ఈ ప్రయాణం అంత సులభంగా జరగలేదు. మధ్యలో ఇరుక్కుపోయిన మమ్మల్ని రమేష్ గారు ఒడ్డుకు తీసుకు వచ్చారు. ప్రభాస్ గారికి కమర్షియల్ చిత్రాలంటేనే చాలా ఇష్టం. ఇందులోని ప్రతీ డైలాగ్ అద్భుతంగా ఉంటుంది. మా విశ్వ గారు సినిమా కోసం చాలా కష్టపడ్డారు. సురేందర్ గారి ప్రతీ ఫ్రేమ్ అద్భుతమనే చెప్పాలి. గౌతమ్ గారు ఇచ్చిన సంగీతం అందరినీ ఆకట్టుకుం టుంది. 'ఫైటర్ శివ' అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు.

దర్శకుడు ప్రభాస్ నిమ్మల మాట్లాడుతూ .. ' అశ్వనీదత్, సంపత్ నంది గారి వల్లే ఈ 'ఫైటర్ శివ' ఇక్కడి వరకు వచ్చింది. మా మూవీ పోస్టర్‌ను సంపత్ నంది గారు, టీజర్‌ను అశ్వనీదత్ గారు రిలీజ్ చేసినందుకు థాంక్స్. నేను ఇప్పుడు చిన్న సినిమా



తీస్తున్నాను కావొచ్చు.. భవిష్యత్తులో మాత్రం నేను పెద్ద దర్శకుడిని అవుతాను. అప్పుడు నా వద్దకు సాయం కోసం వచ్చే కొత్త వారికి కచ్చితంగా అందుబాటులో ఉంటాను. ఓ సందేశాత్మకంగా చిత్రంగా 'ఫైటర్ శివ'ను తెరకెక్కించాం. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మన ప్రభుత్వాలు ఎంతో ప్రయత్నిస్తు న్నాయి. టైటిల్ రోల్‌లో మణికాంత్ నటించారు. సునీల్ గారు, వికాస్ వశిష్ట వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. చిన్న సినిమాల్ని, కొత్త వారిని ఇండస్ట్రీలో ప్రోత్సహించాలి. 'మిరాకిల్' అనే ఓ చిత్రాన్ని కూడా చేయబో తోన్నాను. అది కూడా త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. మూడు నెలల క్రితం క్యాన్సర్‌తో మా అమ్మ గారు మరణించారు. బసవతా రకం క్యాన్సర్ హాస్పిటల్‌లో మా అమ్మ గారికి ట్రీట్మెంట్ జరిగింది. ఆ ట్రీట్మెంట్, హాస్పిటల్ వల్లే మా అమ్మ గారు ఇంకో మూడు నెలలు ఎక్కువగా బతికారు. ఇంత గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నందమూరి బాలకృష్ణ గారికి థాంక్స్. రిలీజ్ టైంలో అయినా ఆర్టిస్టులు ప్రమోషన్స్‌కి సహకరిస్తే బాగుంటుంది. సురేందర్ రెడ్డి గారి సహకారం వల్లే ఇక్కడి వరకు వచ్చాను. గౌతమ్ సంగీతం అద్భుతంగా వచ్చింది. విశ్వనాథ్ ఎడిటింగ్ బాగా కుదిరింది. అందరి సహకారం వల్లే అవుట్ పుట్ బాగా వచ్చింది. నర్సింహ గౌడ్ గారు వాళ్ల అబ్బాయిని హీరోగా పరిచయం చేయాలని అనుకున్నారు. ఆ క్రమంలో యాక్షన్, మాస్, కమర్షియల్, మెసెజ్ ఓరియెంటెడ్ 'ఫైటర్ శివ' సబ్జెక్ట్ చెప్పాను. రమేష్ గారు మా వెన్నంటే నిల్చున్నారు. తెలంగాణ నుంచి మణికాంత్ అనే స్టార్ హీరో రాబోతోన్నాడు. మా మూవీని అందరూ ఆశీర్వదించండి' అని అన్నారు.

ఎమ్మెల్యే రామలింగం మాట్లాడుతూ .. ''ఫైటర్ శివ' కోసం ప్రభాస్ ఎంతో కష్టపడ్డారు. ప్రభుత్వం డ్రగ్స్ మీద చేసే పోరాటం ఆధారంగా 'ఫైటర్ శివ'ను తెరకెక్కించారు. చిరంజీవి గారు ఎప్పుడూ కూడా కొత్త వాళ్లు రావాలని చెబుతుంటారు. ఇప్పుడు మణికాంత్ అనే కొత్త హీరో రాబోతోన్నారు. 'ఫైటర్ శివ'ను అందరూ ఆదరించండి' అని అన్నారు.

నిర్మాత నర్సింహా గౌడ్ మాట్లాడుతూ .. 'నేను చాలా కథలు విన్నాను. ఓ టైంలో ప్రభాస్ గారు ఈ 'ఫైటర్ శివ' స్టోరీ చెప్పారు. ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారు డ్రగ్స్ మీద పోరాడుతు న్నారు. అదే సందేశాన్ని ఈ మూవీతో మేం ఇవ్వబోతోన్నాం. యువతను మేల్కొపేలా మా 'ఫైటర్ శివ' ఉంటుంది. త్వరలోనే ఈ మూవీ విడుదల కాబోతోంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా మా చిత్రం ఉంటుంది' అని అన్నారు.

నిర్మాత ఉన్నం రమేష్ మాట్లాడుతూ .. 'డ్రగ్స్ నిర్మూలించాలనే ప్రభుత్వ పోరాటాన్ని ఆధారంగా తీసుకుని 'ఫైటర్ శివ'ను మా దర్శకుడు ప్రభాస్ నిమ్మల తెరకె క్కించారు. మణికాంత్ ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు. 'ఫైటర్ శివ' పెద్ద విజయం సాధిస్తుంది. చిన్న సినిమా.. పెద్ద సినిమా.. అన్న తేడా లేకుండా అవుట్ పుట్‌ను బట్టి ఆడియెన్స్ ఆదరిస్తారు. 'ఫైటర్ శివ' అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ గౌతం రవిరాం మాట్లాడుతూ .. 'నేను ఇండస్ట్రీలోకి వచ్చి 20 ఏళ్లు అవుతోంది. ఇప్పటి వరకు ఓ 12 చిత్రాలు చేశాను. మరికొన్ని సినిమాలు చేతిలో ఉన్నాయి. ఇప్పుడు 'ఫైటర్ శివ' అని వస్తున్నాను. ప్రభాస్ నిమ్మల నాకు ఎన్నో ఏళ్ల నుంచి తెలుసు. ఆయన మంచి కథను రాసుకున్నారు. మ్యూజిక్, విజువల్స్, ఎడిటింగ్ బాగుంది. మణికాంత్ అద్భుతంగా నటించాడు. ఈ మూవీ గొప్ప విజయం సాధిస్తుంది' అని అన్నారు.

కెమెరామెన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ .. 'ప్రభాస్ నాకు ముందుగా చిన్న సినిమా అని చెప్పాడు. 'ఫైటర్ శివ' కథ విన్నాక ఇది చిన్న మూవీ కాదని నాకు అర్థమైంది. 'మిరాకిల్' అని ప్రభాస్ మరో మూవీని చేస్తున్నారు. ప్రభాస్ ఎంతో టాలెంటెడ్ పర్సన్. మణికాంత్ ఈ మూవీలో అదర గొట్టేశాడు. అతను ముమ్ముందు మరింత ఎత్తుకు ఎదుగుతాడు. నిర్మాతలైన రమేష్, నర్సింహ గారు మా అందరితో ఎంతో సరదాగా ఉండేవారు. 'ఫైటర్ శివ' పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

నటుడు శ్రీధర్ మాట్లాడుతూ .. 'డ్రగ్స్ బ్యాక్ డ్రాప్‌లో మన తెలుగులో ఎక్కువ సినిమాలు రావడం లేదు. ఇప్పుడు 'ఘాటీ', 'ఫైటర్ శివ' అనే చిత్రాలు డ్రగ్స్, గంజాయి మెయిన్ టాపిక్‌గా రాబోతోన్నాయి. ప్రభాస్ అన్న ఈ మూవీని అద్భుతంగా తీశారు. ఆయన తీయబోతోన్న 'మిరాకిల్' కూడా పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

నటుడు ఆనంద్ మాట్లాడుతూ .. 'ప్రభాస్ అన్న ఈ 'ఫైటర్ శివ'కి చాలా కష్టపడ్డారు. 'ఫైటర్ శివ' తరువాత ప్రభాస్ అన్న రేంజ్ మారుతుంది. ఆయన పెద్ద దర్శకుడు కాబోతోన్నారు. మణికాంత్ ఈ మూవీలో చక్కగా నటించాడు. సురేందర్ రెడ్డి కెమెరా వర్క్ బాగుంది. మంచి టీం కలిసి చేసిన ఈ చిత్రం పెద్ద విజయం కావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

ఎడిటర్ విశ్వనాథ్ మాట్లాడుతూ .. 'కెమెరామెన్ సురేందర్ గారి వల్ల నాకు ఈ 'ఫైటర్ శివ' అవకాశం వచ్చింది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన దర్శకుడు ప్రభాస్, నిర్మాతలు రమేష్ గారికి, నర్సింహా గారికి థాంక్స్' అని అన్నారు.

## 'ఓజీ' చిత్రం నుండి ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్ విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'ఓజీ'. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గ్యాంగ్‌స్టర్ అవతార్‌లో కనిపించనున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఓజీ' సినిమా నుంచి ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్‌ను తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో ఆమె కన్మణిని పాత్రలో అలరించనున్నారు. 'ఓజీ' రూపంలో ఓ భారీ యాక్షన్ చిత్రాన్ని వెండితెరపై చూడబోతున్నా మనే హామీని ఇప్పటిదాకా విడుదలైన ప్రచార చిత్రాలు ఇచ్చాయి. తాజాగా విడుదలైన ప్రియాంక మోహన్ ఫస్ట్ లుక్ మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఒక పోస్టర్ దయ, బలం, నిశ్శబ్దాన్ని ప్రదర్శిస్తోంది. మరో పోస్టర్ ప్రశాంతత మరియు గృహ వాతావర ణాన్ని సూచిస్తుంది. ఇప్పటికే విడుదలైన పవన్ కళ్యాణ్ పాత్రకు సంబంధించిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించింది. ఇప్పుడు ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్ కూడా కట్టిపడేస్తోంది. సుజీత్ యొక్క విస్ఫోటన కథనానికి భావోద్వేగ లోతును, ఆకర్షణను పవన్ కళ్యాణ్ మరియు ప్రియాంక అరుల్ మోహన్ జోడిస్తున్నారు. ప్రతి తుఫానుకు అవసరమైన ప్రశాంతత ప్రియాంక మోహన్ పాత్ర అని నిర్మాతలు అభివర్ణించారు. ఇటీవల విడుదలైన 'ఓజీ' మొదటి గీతం 'ఫైర్ స్టార్మ్'కు విశేష స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతాన్ని విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో ప్రోమో విడుదల కానుంది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్, ప్రియాంక అరుల్ మోహన్ తో పాటు ఇమ్రాన్ హష్మి, అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. 2025లో అతిపెద్ద సినిమాటిక్ ఈవెంట్‌గా ఇది రూపుదిద్దుకుంటోంది. సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రాహకులుగా రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస వ్యవహరిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఓజీ' చిత్రం సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.



## కేవలం రూ.99లకే అంతులేని వినోదాన్ని అందిస్తున్న ZEE5.. ట్రెండింగ్‌లో రీసెంట్ బ్లాక్ బస్టర్ 'మోతెవరి లవ్ స్టోరీ'

ఇండియాలో బిగ్గెస్ట్ ఓటీటీ సంస్థగా ZEE5 టీం ప్రేక్షకులకు అద్భుతమైన



సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇస్తోంది. తెలుగులో వరుసగా సిరీస్‌లు, సినిమాలు అందిస్తూ ఆడియెన్స్‌ను ఆశ్చర్యపరు స్తోంది. ఈక్రమంలో రీసెంట్‌గానే 'మోతెవరి లవ్ స్టోరీ' అంటూ ZEE5 తన ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇక ఇలాంటి అంతులేని వినోదాన్ని నెలకు కేవలం రూ.99 ల ప్లాన్‌తో వీక్షకులు డాల్బీ అట్మాస్ ఆడియోతో 4K నాణ్యతలో తెలుగు కంటెంట్‌ను 30 రోజుల పాటు 2 డివైస్ లో ఆస్వాదించవచ్చు. ఈ అద్భుతమైన ఆఫర్‌ను తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం ఆడియెన్స్‌కు ZEE5 ఇస్తోంది.

భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌గా ZEE5 దూసుకు పోతోంది. బ్లాక్‌బస్టర్ ఒరిజినల్ సిరీస్‌లను, సూపర్‌హిట్ సినిమాలను అన్ని భాషల్లో అందిస్తూ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. సౌత్, నార్త్ మార్కెట్లలో ZEE5 ప్రస్తుతం దుమ్ములేపే స్తోంది. ఇక ZEE5 నిరంతరం ప్రాంతీయ భాషల్లో, ప్రాంతీయ కంటెంట్‌కు ప్రాధాన్యత ఇస్తూ.. తెలుగు, తమిళం, కన్నడ, మరాఠీ, గుజరాతీ, బంగ్లా, ఒడియా, భోజ్‌పురి, పంజాబీలలో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంది.

ఈ క్రమంలో ZEE5 తెలుగు ఇటీవల 'మోతెవరి లవ్ స్టోరీ' అంటూ ఓ అందమైన గ్రామీణ ప్రేమ కథను ఆడియెన్స్‌కు అందించింది. అనిల్ గీలా, వర్షిణి ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన ఈ సిరీస్ ఆగస్ట్ 8న ప్రీమియర్ అయి.. అద్భుతమైన స్పందనను దక్కించుకుంది. కేవలం మూడు రోజుల్లోనే 4 లక్షలకు పైగా వ్యూయర్స్ ఈ సిరీస్‌ను వీక్షించారు. దీంతో రీజనల్ కంటెంట్ విభాగంలో 'మోతెవరి లవ్ స్టోరీ' సరి కొత్త బెంచ్ మార్క్‌ను సెట్ చేసినట్టు అయింది.

ఈ కంటెంట్‌ను మరింత అందుబాటు లోకి తీసుకురావడానికి ZEE5 తెలుగు ఇప్పుడు ₹99కి ప్రత్యేక నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్‌తో వీక్షకులు డాల్బీ అట్మాస్ ఆడియోతో 4K నాణ్యతలో తెలుగు కంటెంట్‌ను 30 రోజుల పాటు ఆస్వాదిం చవచ్చు, ఈ ప్లాన్ ప్రకారం గరిష్టంగా రెండు పరికరాల్లో యాక్సెస్ చేసుకోవచ్చు.

ప్రాంతీయ వినోదం పట్ల తన నిబద్ధతను విస్తరించుకుంటూ ZEE5 హిందీ+పంజాబీ+భోజ్‌పురి, తమిళం, కన్నడ, మలయాళం, మరాఠీ+గుజరాతీ, బంగ్లా+ఒడియాతో సహా ఇతర భాషలకు కూడా ఇలాంటి ₹99 నెలవారీ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది.
ఈ సరసమైన ప్రాంతీయ సబ్‌స్క్రిప్షన్‌లతో ZEE5 భారతదేశంలోని ప్రతి గ్రామం, ప్రతీ ఇంటిని చేరుకోవాలనే లక్ష్యాన్ని పెట్టుకుంది. అందరికీ నాణ్యమైన వినోదాన్ని అందుబాటులోకి తీసుకు వస్తూ.. హెల్దీ కంటెంట్‌ను అందిస్తూ అందరినీ మెప్పిస్తోంది. ZEE5 తెలుగు సరసమైన ₹99 నెలవారీ ప్లాన్‌ను ఈరోజే సబ్‌స్కైబ్ చేసుకోండి.. అంతులేని వినోదాన్ని పొందండి.

## కన్యాకుమారి నేచురల్ క్యారెక్టర్స్‌తో హై ఎంటర్టైన్‌మెంట్ అందించే సినిమా. ఆడియన్స్ కు అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: ప్రెస్ మీట్ లో యాక్ట్రెస్ మధు శాలిని

ప్రముఖ నటి మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ "కన్యా కుమారి" చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువ స్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రెస్ మీట్ లో మూవీ ప్రెజెంటర్ మధు షాలిని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు. ఈ వేడుకకు విచ్చేసి మమ్మల్ని సపోర్ట్ చేసిన ప్రవీణ్ గారికి థాంక్యూ. కన్యాకుమారి టీజర్ చూడగానే నాకు చాలా నచ్చేసింది. గీత్ చాలా అద్భుతమైన క్యారెక్టర్ లో చాలా అందంగా కనిపించారు. సృజన్ తీసిన పుస్తక విమానం సినిమా నాకు చానా నచ్చిం.ది అలాంటి కొత్త టాలెంట్ ని సపోర్ట్ చేయాలని పించింది. మీ అందరూ కూడా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మా అమ్మ నాన్న ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహం తర్వాత మా అమ్మ ఉన్నత విద్యల్ని అభ్యసించారు. ఒకరిని ఒకరు చాలా సపోర్ట్ చేసుకున్నారు. ఈ సినిమా చూసిన తర్వాత మా అమ్మానాన్న లవ్ స్టోరీ కూడా ఇలానే స్టార్ట్ అయ్యింటుందని పించింది. ఇది ఈ సినిమాతో నా పర్సనల్ కనెక్షన్. సృజన్ చాలా కష్టపడి పాషన్ తో ఈ సినిమా చేశారు. ఈ సినిమాని బన్నీ వాసు గారికి చూపించబో



తున్నాము. ఆయనకి నచ్చాలని కోరుకుంటున్నాము. ఆయన మాకు ఇచ్చిన ధైర్యం మర్చిపోలేము. ఈ సందర్భంగా ఆయనకి హృదయపూర్వక కృతజ్ఞతలు. వినాయక చవితి రోజు ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు వస్తుంది. మరిన్ని బ్యూటిఫుల్ ఫిలిమ్స్ తో మీ ముందుకు రావాలని ప్రయత్నిస్తున్నాను. మీ అందరికీ సపోర్ట్ కావాలి. థాంక్యు సో మచ్'

గీత్ సైని మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఇది ఒక డ్రీమ్ లాగా ఉంది. చాలా గ్రేట్ ఫుల్ గా ఫీల్ అవుతున్నాను. ఈ మూమెంట్ మధు గారి వలన ఇది పాజిబుల్ అయింది. వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇది విలేజ్ బ్యాక్ డ్రాప్ లో ఉండే యూనిక్ లవ్ స్టోరీ. వర్షం పడినప్పుడు వచ్చే మట్టి సువాసన అంతా స్వచ్ఛంగా ఉంటుంది. ఈ సినిమాచూసిన ప్పుడు కూడా మనసును హత్తుకునే అనుభూతిని ఇస్తుంది. ఇందులో కన్యాకుమారి లాంటి పాత్ర చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి రోల్ వచ్చినందుకు చాలా అదృష్టంగా భావిస్తున్నాను. డైరెక్టర్ గారు అంత అద్భుతంగా ఈ క్యారెక్టర్ రాశారు. ఈ సినిమా చూశాక ఒక మంచి సినిమా చూసామని అనుభవితి ప్రేక్షకులకు రావాలని ఆ దేవున్ని కోరుకుంటున్నాను.

డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. కన్యాకుమారి దర్శకుడిగా నాకు రెండో చిత్రం. ప్రొడ్యూసర్ గా నా మొదటి చిత్రం. ఈ సినిమా పంట పొలాల్లో గట్ల మీద పుట్టిన ఒక వైల్డ్ ఫ్లవర్ లాంటిది. కరోనా లాక్ డౌన్ సమయంలో శ్రీకాకుళంలో ఒక ఊరిలో ఉండిపోయాను. మార్నింగ్ వాక్ చేస్తున్నప్పుడు ఒక అమ్మాయి మార్నింగ్ వాక్ చేస్తూ శ్రీకాకుళం వరకు నడిచి వెళ్ళేది. ఆ పక్కనే నలుగురు కుర్రాళ్ళు ఒక చెట్టు కింద కూర్చుని సరదాగా మాట్లాడు కుంటున్నారు. ఈ విజువల్ నాకు చాలా నచ్చింది. అలాంటి మనుషులతో అక్కడే సినిమా చేయాలనిపించింది. అలాంటి సినిమా చేయాలంటే కథలో నటీనటులు ఒదిగిపో యేనట్లు ఉండాలి. అలాంటి నటులు ఈ సినిమాల్లో కుదిరారు. ఇందులో నటించిన నటీనటులందరూ ఆ యాసని సరిగ్గా పట్టుకున్నారు. నటీనటు లందరినీ శ్రీకాకుళం తీసుకెళ్ళి పోయి ఆ ప్రాసెస్ లో తయారు చేసిన సినిమా ఇది. గీత్ అద్భుతంగా నటించింది. సినిమా అంతా పూర్తయిన తర్వాత ఇక్కడ కొంత మందికి చూపించాం. వాళ్ళందరూ కూడా చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. అప్పుడు మరింత నమ్మకం వచ్చింది. షాలిని మేడం గారు ఈ సినిమా చూశారు. చాలా సపోర్ట్ చేశారు. నేచురల్ క్యారెక్టర్స్ తో హై ఎంటర్ టైనర్ ఇది. రియల్ ఎమోషన్స్ వుంటాయి. మంచి అనుభూతిని పొందాలంటే కన్యాకుమారి సినిమా చూడాలని కోరుకుంటున్నాను పవీన్ సినిమా బండి కూడా ఇలాగే చాలా కష్టాలు పడుతూ తీశాడు.తన పరదా సినిమా రిలీజ్ అవుతుంది. అందరూ చూడాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాని ముందుకు తీసుకొస్తున్న మధు మేడం గారికి మరోసారి కృతజ్ఞతలు.

డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సృజన్ నాకు చిన్నప్పటి నుంచి ఫ్రెండ్. తన ఫస్ట్ సినిమా పుష్పక విమానం నాకు చాలా ఇష్టం. ఈ సినిమా చాలా మంచి పాజిటివ్ వైపు ఇచ్చింది. ఒక పల్లెటూరి లవ్ స్టోరీ చూసి చాలా కాలం అయింది. అందరూ చాలా నేచురల్ గా చేశారు. ఇలాంటి సినిమా చేయడం చాలా కష్టం. లాంటి సినిమాలు రావాలి. చాలా పాజిటివ్ వైస్ కనిపిస్తున్నాయి. ఒక ఫ్రెష్ ఫీలింగ్ కనిపిస్తుంది. తప్పకుండా థియేటర్స్ కి వెళ్లి ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను.

మ్యూజిక్ డైరెక్టర్ రవి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మంచి కంటెంట్ ఉన్న కథని సపోర్ట్ చేసిన మధుషాలిని గారికి థాంక్యూ. ఈ సినిమా చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. మా దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు తప్పకుండా మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది.

ఎడిటర్ నరేష్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాని సపోర్ట్ చేసిన మధుశాలిని గారికి థాంక్యూ. ఒక మంచి సినిమా చూశామనే అనుభూతినిచ్చే సినిమా ఇది. తప్పకుండా ఆగస్టు 27న ఈ సినిమాని థియేటర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను.

కో ప్రొడ్యూసర్ అప్పలనా యుడు మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమా నిర్మాణం నుంచి ముగింపు వరకు చూశాను. పల్లెటూరి ప్రేమ కథ వచ్చి చాలా రోజులైంది. ఇది నేచురల్ లవ్ స్టోరీ. చాలా అద్భుతమైన లొకేషన్స్ ఈ సినిమాలో చూస్తాం. సజీవమైన కళింగాంధ్ర భాషను కూడా ఈ సినిమాలో చూపించారు. తప్పకుండా ఈ సినిమాని అందరూ చూసి ప్రోత్సహించాలని కోరుకుంటు న్నాను.

కో ప్రొడ్యూసర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాకి మధు శాలిని గారు చాలా సపోర్ట్ చేశారు. సృజన్ గొప్ప విజన్ తో తీశారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ చాలా కొత్త అనుభూతిని అందిస్తుంది.

## సుందరకాండ మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఆగస్ట్ 27న ఫ్యామిలీ అంతా కలసి థియేటర్స్ లో ఈ సినిమా చూసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను: ప్రెస్ మీట్ లో హీరో నారా రోహిత్

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (SPP) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రెస్ మీట్ లో హీరో నారా రోహిత్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సుందరకాండ ట్రైలర్, సాంగ్స్ కి చాలా మంచి రెస్పాన్స్ ఉంది. ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఫ్యామిలీ అంతా



కలిసి వెళ్లి ఈ సినిమాను చూడొచ్చు. సినిమా మొదలైనప్పుడు ఎంత హ్యాపీగా ఉన్నామో ఇప్పుడు అంతే హ్యాపీగా ఉన్నాం. వినాయక చవితికి ఈ సినిమా రిలీజ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది. మా టెక్నీషియన్స్ కోస్టార్స్ అందరికీ ఈ సినిమా చాలా మంచి జ్ఞాపకంగా ఉంటుంది. చాలా మంచి హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. ట్రైలర్ ని లాంచ్ చేసిన ప్రభాస్ గారికి థాంక్యూ. అలాగే మా ఫ్రెండ్స్ అందరు కూడా లాంచ్ చేశారు. వాళ్ళు అందరికీ థాంక్యు. వినాయక చవితి రోజు ఫ్యామిలీ అంతా కలసి థియేటర్స్ లో ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను.

శ్రీ దేవి విజయ్ కుమార్ మాట్లాడుతూ. అందరికి నమస్కారం. ఆగస్టు 27న ఈ సినిమా రిలీజ్ కాబోతోంది. ఆ రోజు కోసం మేమంతా ఎంతగానో ఎదురు చూస్తున్నాం. మా టీమ్ అందరికీ థాంక్యు వెరీ మచ్. సినిమా మొత్తం చాలా ఎంజాయ్ చేశాం. ప్రమోషన్స్ లో ఇంకా ఎంజాయ్ చేస్తున్నాము. చాలా కాలం తర్వాత ఈ సినిమా చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మా సినిమా ట్రైలర్ ని లాంచ్ చేసిన ప్రభాస్ గారికి థాంక్యూ సో మచ్. అలాగే ఈ సినిమాకి సపోర్ట్ చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మంచి ఎంటర్టైనర్ ఇది. థియేటర్ కి వచ్చి అందరూ హ్యాపీగా చూడొచ్చు. ఈ సినిమా చాలా ఫ్రెష్ గా ఉంటుంది. థియేటర్స్ కి వెళ్లి ఫ్యామిలీతో పాటు ఈ సినిమా చూడాలని కోరుకుం టున్నాను.

డాక్టర్ నరేష్ వి కె మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమా జనాల్లోకి చాలా అద్భుతంగా వెళుతుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756